News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 04 | సంచిక :332 | ఖమ్మం | సోమవారం జనవరి 12, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# సెక్రటేరియెట్లోనే పెద్ద సస్పెన్స్ థ్రిల్లర్..

## శాఖ ఒకరిది, పెత్తనం మరకొరిది.. జీవో ఇచ్చేది ఇంకొకరు: హరీశ్ రావు

- సినిమా టికెట్ రేట్ల పెంపుతో సంబంధం లేదన్న సినిమాటోగ్రఫీ మంత్రి: హరీశ్
- శాఖ ఒకరిది.. పెత్తనం మరకొరిది.. జీవో ఇచ్చేది ఇంకొకరు
- మంత్రికి తెలియకుండా నిర్ణయమా?.. ప్రభుత్వాన్ని నడిపిస్తున్నదెవరు?
- మొన్నటి ఎన్నికల్లో ఓడిన వ్యక్తే దీని వెనకున్నరు?.. కోమటిరెడ్డిని చూస్తే జాలేస్తున్నది
- ఒక్కో సినిమాకు ఎన్ని కోట్లు వసూలు చేస్తున్నరో బయటపెట్టమని వెల్లడి



: రాష్ట్రంలో ఇప్పుడు థియేటర్లలో కన్నా సెక్రటేరియెట్?లోనే పెద్ద సస్పెన్స్ థ్రిల్లర్? సినిమా నడుస్తున్నదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. రాష్ట్రంలో అసలు ప్రభుత్వం ఉందా? ఉంటే ఎవరి కంట్రోల్?లో ఉందనే అనుమానాలు కలుగుతున్నాయని ఆదివారం ఓ ప్రకటనలో ఆయన విమర్శించారు.
"ఒకవైపు టికెట్ ధరలు పెంచుతూ జీవో బయటికి వస్తుంది. మరోవైపు.. ఆ శాఖకు బాధ్యత వహించాల్సిన సినిమాటోగ్రఫీ మంత్రేమో 'నాకు తెలియదు.. నా ప్రమేయం లేదు.. నా దగ్గరకు ఫైల్ రాలేదు' అని నిస్సహాయంగా చేతులెత్తేస్తారు. శాఖ ఒకరిది.. పెత్తనం మరొకరిది.. జీవో ఇచ్చేది ఇంకొకరు. సాక్షాత్తు ఒక మంత్రికి తెలియకుండానే.. ఆయన శాఖలో ఇంత పెద్ద నిర్ణయం జరిగిపోతుంటే అసలు ఈ ప్రభుత్వాన్ని నడిపిస్తున్నది ఎవరు? సీఎం రేవంత్ రెడ్డీ.. మీరు నడుపుతున్నది సర్కారా.. సర్కస్? కంపెనా? టికెట్ల పెంపు విషయంలో హైకోర్టు మొట్టికాయలు వేసినా ప్రభుత్వ తీరు మారకపోవడం శోచనీయం. ఒక వైపు అసెంబ్లీ సాక్షిగా సొంత డబ్బా.. మరొకవైపు క్షేత్రస్థాయిలో అడ్డగోలు నిర్ణయాలు. సీఎం కుర్చీలో ఉన్నంత కాలం సినిమా టికెట్ రేట్ల పెంపు, బెనిఫిట్ షోలు ఉండవు. ఎవరికీ స్పెషల్ ప్రివిలేజ్ ఇవ్వం.. అని మైకు పట్టుకొని అసెంబ్లీ సాక్షిగా రేవంత్? ఊదరగొట్టిండు. మరి ఇప్పుడు రాత్రికి రాత్రే జీవోలు ఎట్లా వచ్చినయ్?" అని ప్రశ్నించారు.

**కేసీఆర్ ప్రభుత్వమే వస్తదన్నందుకు కక్ష..**
వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే అన్నందుకు ఒక హీరో సినిమాపై కక్షగట్టారని హరీశ్ రావు అన్నారు. ఒక సినిమాకేమో అర్ధరాత్రి దాకా పర్మిషన్ ఇవ్వరని, ఇంకో సినిమాకేమో రెండ్రోజుల ముందే రాచమర్యాదలతో పర్మిషన్? ఇస్తున్నారని విమర్శించారు. పేరు మరచిపోయారని ఇంకో హీరోను జైలుకు పంపించారని మండిపడ్డారు. నచ్చినోళ్లయితే టికెట్ రేట్? రూ.600కి పర్మిషన్ ఇచ్చారన్నారు. వారం మొత్తం రేట్లు పెంచుకునేందుకు రెడ్? కార్పెట్ వేస్తారా? అని ప్రశ్నించారు.

**కోమటిరెడ్డిని చూస్తే జాలేస్తున్నది..**
సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్?రెడ్డి పరిస్థితిని చూస్తే జాలేస్తున్నదని హరీశ్ రావు అన్నారు. సినిమా టికెట్ల రేట్ల పెంపుపై హోం శాఖ జీవో ఇస్తుందని, ఆ విషయం తనకు తెలియదని మంత్రి అంటున్నారని చెప్పారు. తన శాఖతోనే తనకు ఏ సంబంధం లేదని ఆయన ఎందుకు అంటున్నారని

వివరాలు 2లో..



# 16 నుంచి సీఎం మున్సిపల్ ప్రచారం

- ఉమ్మడి ఆదిలాబాద్ నుంచి శ్రీకారం
- అదేరోజు సదర్మాట్ బ్యారేజీ ప్రారంభం
- ఉమ్మడి జిల్లాల ఇన్‌ఛార్జి మంత్రులకే సభల బాధ్యతలు!

సంక్రాంతి పండగ తరవాత మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శ్రీకారం చుట్టబోతున్నారు. ఈ నెల 16న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలతో పర్యటన ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా బహిరంగసభలో ప్రసంగిస్తారు. అదేరోజు సదర్మాట్ బ్యారేజీ ప్రారంభోత్సవంతో పాటు, చనాఖా–కోర్ట ప్రాజెక్టు సందర్శన, సభ ఉంటుందని కాంగ్రెస్ పార్టీవర్గాలు తెలిపాయి. ఈ కార్యక్రమాలతోనే మున్సిపల్ ఎన్నికల ప్రచారాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారు. వాస్తవానికి ఫిబ్రవరి 3న జడ్చర్లలో నిర్వహించే బహిరంగ సభతో ప్రచారం ప్రారంభించాలని అనుకున్నా సమయం సరిపోదని.. అంతకన్నా ముందే జరపాలని తాజాగా నిర్ణయించారు.

**శంకుస్థాపనలు.. సభలు..**
ఈ నెల 17న జడ్చర్లలో ట్రిపుల్ ఐటీ నిర్మాణానికి, మహబూబ్‌నగర్‌లో అభివృద్ధి కార్యక్రమాలకు సీఎం శంకుస్థాపన చేసి, ఇదే పట్టణంలో ఏర్పాటుచేసే బహిరంగసభలో ప్రసంగించనున్నారు.
18న పాలేరులో అభివృద్ధి

వివరాలు 2లో..



# ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ దిశగా భారత్.. మోదీ

రాజ్‌కోట్: భారతదేశ ఆర్థిక వ్యవస్థ ప్రపంచం లోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ దిశగా దూసుకెళ్తోందని, దేశంలో ద్రవ్యోల్బణం అదుపులో ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ప్రపంచ అనిశ్చితి మధ్య భారతదేశం అపూర్వ మైన నిశ్చయత దశ ను చూస్తోందని, పరోక్షంగా బంగ్లాదేశ్, నేపాల్, శ్రీలంకలో

వివరాలు 2లో..

# పీఎస్ఎల్వీ- సీ 62 లాంచ్ కు కౌంట్ డౌన్ ప్రారంభం ఇస్రో




ఉమ్మడి నెల్లూరు జిల్లా, శ్రీహరికోట లోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్)లో ప్రతిష్టాత్మక రాకెట్ ప్రయోగానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. పీఎస్ఎల్వీసీ 62 రాకెట్ ప్రయోగానికి సంబంధించి ఆదివారం మధ్యాహ్నం 12:17 గంటలకు కౌంట్ డౌన్ ప్రక్రియ ప్రారంభమైంది. మొత్తం 22 గంటల పాటు కౌంట్ డౌన్ కొనసాగనుంది. ఇస్రో శాస్త్రవేత్తలు పీఎస్ఎల్వీసీ 62 రాకెట్ ద్వారా ఈఓఎస్ ఎన్ 1 శాటిలైట్ ను అంతరిక్ష కక్ష్య లోకి ప్రవేశపెట్టేందుకు సిద్ధమయ్యారు. ఈ ప్రయోగం ద్వారా 8 విదేశీ, 7 స్వదేశీ ఉపగ్రహాలను ఒకేసారి కక్ష్యలోకి పంపనున్నారు. ఈ ప్రయోగం భారత అంతరిక్ష పరిశోధనలో మరో కీలక మైలు రాయిగా నిలవనుంది. ఈఓఎస్ ఎన్ 1 శాటిలైట్ కు ఇస్రో శాస్త్రవేత్తలు 'అన్వేషన్' అనే

వివరాలు 2లో..



## రామగుండంలో800 మెగావాట్ల
# థర్మల్ పవర్ ప్లాంట్

- పాదయాత్ర సమయంలో రాసుకున్నవన్నీ గుర్తున్నాయి: భట్టి కీలక వ్యాఖ్యలు
- కొద్దిరోజుల్లోనే అధికారిక ప్రకటన
- ప్రజాప్రతినిధి అంటే ఎమ్మెల్యే స్థాయిలో విలాస జీవితం కాదు
- రాజకీయ అవసరాల కోసం ప్రజలను అయోమయానికి గురిచేయొద్దు
- పాలకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును పూర్తి చేస్తం
- పేదలు ఆత్మ గౌరవంతో బ్రతికేలా ఇందిరమ్మ ఇండ్లు
- మత విద్వేషాలు రెచ్చగొట్టే వారిని పట్టించుకోవద్దు
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

వివరాలు 2లో..

# రూ.7 లక్షల చైనా మాంజా సీజ్.. కాలాపత్తర్లో వ్యాపారి అరెస్ట్

## హర్యానా నుంచి తెప్పించి అమ్మకాలు

ఓల్డ్‌సిటీలోని కాలాపత్తర్‌లో రూ.7 లక్షల చైనా మాంజా పట్టుబడింది. మహ్మద్ షాజైబ్ అలియాస్ అనీస్ (42) కాలాపత్తర్?లో నివాసం ఉంటూ స్థానికంగా పతంగుల వ్యాపారం చేస్తున్నాడు. పక్కా సమాచారంతో ఆదివారం అనీస్ దుకాణంపై వెస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ అండ్ సౌత్ వెస్ట్ జోన్ టీమ్స్ అడిషనల్ డిప్యూటీ కమిషనర్ మహ్మద్ ఇక్బాల్ సిద్దిక్, వెస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ ఇన్?స్పెక్టర్ యాదేందర్, ఎస్అబ ఐపీ జి. సందీప్ రెడ్డి పర్యవేక్షణలో పోలీసులు దాడి చేశారు. 345 బాబిన్ల చైనా మాంజాను స్వాధీనం చేసుకొని, నిందితుడిని అరెస్ట్ చేశారు.హర్యానాకు చెందిన తన సహచరుడు విక్రమ్ మెహతా ద్వారా మాంజాను హైదరాబాద్?కు తెప్పించి అమ్ముతున్నట్లు గుర్తించారు. పట్టుబడిన మాంజా విలువ దాదాపు రూ.7 లక్షలు వరకు ఉంటుందని పోలీసుల అంచనా.



# ఖమ్మంలో కుబేర స్కామ్..

## సినిమా తరహాలో అమాయకుల బ్యాంక్ అకౌంట్ల నుంచి. రూ.547 కోట్ల స్కామ్



- అంతర్జాతీయ ముఠాలతో కలిసి హైదరాబాద్, కంబోడియాలో కాల్ సెంటర్లు
- గేమింగ్, బెట్టింగ్, ట్రేడింగ్ పేరుతో సైబర్ మోసాలు
- నిరుద్యోగులకు ఉద్యోగాల ఆశ చూపి.. వాళ్లతో బ్యాంక్ అకౌంట్లు ఓపెన్
- సైబర్ ఫ్రాడ్స్ ద్వారా సంపాదించిన సొమ్ము వాటిల్లోకి ట్రాన్స్‌ఫర్
- మొత్తం 24 మందిపై కేసు.. 18 మంది అరెస్టు
- పరారీలో ప్రధాన నిందితులు సహా మరికొందరు

ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం వీఎం బంజరు పోలీస్ స్టేషన్‌లో ఒక నిరుద్యోగి ఇచ్చిన ఫిర్యాదుతో విస్తుగొలిపే స్కామ్ బయటపడింది. ఇక్కడ తీగ

వివరాలు 2లో..

# ఆలయ పునర్నిర్మాణాన్ని వ్యతిరేకించిన శక్తులు ఇప్పటికీ చురుగ్గానే ఉన్నాయి






అహ్మదాబాద్: స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత సోమనాథ్ ఆలయ పునర్నిర్మాణాన్ని వ్యతిరేకించిన శక్తులు ఇప్పటికీ సజీవంగానే ఉన్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఆ శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వాటిని ఐక్యంగా, బలంగా తిప్పికొట్టాలని పిలుపు నిచ్చారు. గుజరాత్‌లో మూడ్రోజుల పర్యటనలో భాగంగా సోమనాథ్ ఆలయాన్ని ఆదివారం నాడు ఆయన సందర్శించి పూజలు చేశారు. సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ లో పాల్గొన్నారు. సోమనాథ్ ఆలయం పై విదేశీ దురాక్రమణ దారులు అనేకసార్లు దండయాత్రలు చేశారని, ఆలయ విధ్వంసానికి పాల్పడ్డారని, దోచుకున్నారనీ, అయినప్పటికీ ఈ ఆలయం ధైర్యం, త్యాగాలు, దృఢ సంకల్పానికి ప్రతీకగా నిలిచిందని అన్నారు.

వివరాలు 2లో..

# జమ్మూ కాశ్మీర్‌లో పాక్ డ్రోన్ల కలకలం..

## బార్డర్‌లో మరోసారి దాయాది దేశం కవ్వింపు చర్యలు



శ్రీనగర్: సరిహద్దు వెంబడి పాకిస్తాన్ మరోసారి కవ్వింపు చర్యలకు దిగింది. ఆదివారం (జనవరి 11) జమ్మూ కాశ్మీర్‌లోని సాంబా, రాజౌరి, పూంచ్ జిల్లాల్లోని అంతర్జాతీయ సరిహద్దు, నియంత్రణ రేఖ (ఎల్ఓసి) వెంబడి పాకిస్తాన్ డ్రోన్లు కలకలం రేపాయి. సరిహద్దు వెంబడి సుమారు ఐదు డ్రోన్లను గుర్తించిన భద్రతా దళాలు వెంటనే హై అలర్ట్ అయ్యాయి. ఇండియన్ ఆర్మీ కాల్పులు జరపడంతో డ్రోన్లు తిరిగి పాకిస్తాన్ భూభాగంలోకి

వివరాలు 2లో..

# ఇరాన్‌పై దాడికి అమెరికా సన్నాహాలు

- ఆందోళనలతో నెత్తురోడుతున్న ఇస్లామిక్ దేశం
- 10 వేల మందికి పైగా అరెస్టు
- నిరసనకారులపై సైన్యం ఉక్కుపాదం
- అమెరికాకు ఇరాన్ తీవ్ర హెచ్చరికలు
- అప్రమత్తమైన టెల్ అవీవ్

538కి చేరిన మృతుల సంఖ్య



దుబాయ్: నిరసనలతో ఇరాన్ అట్టుడుకుతోంది. ఆందోళన కారుల్ని సైన్యం తీవ్రస్థాయిలో అణచివేస్తుండడంతో ఇరాన్ వీధులు నెత్తురోడుతున్నాయి. ఘర్షణల్లో మరణించిన వారి సంఖ్య ఆదివారం ఏకంగా 538కి చేరుకుంది.

వివరాలు 2లో..

# సెక్రటేరియెట్లోనే పెద్ద సస్పెన్స్ థ్రిల్లర్..

- మొదటి పేజి తరువాయి

ప్రశ్నించారు. టికెట్ రేట్ల పెంపు సీఎం నిర్ణయమేనని కోమటిరెడ్డి చెప్పకనే చెబు తున్నారని విమర్శించారు. ఈ విషయంలో తెర వెనుక ఉన్న రాజ్యాంగేతర శక్తి పాత్ర ఉంద న్నారు. మొన్నటి ఎన్నికల్లో ఓడిపోయి.. నేడు రాజ్యాంగేతర శక్తిగా ఎదిగి సినిమా టికెట్ రేట్లను శాసిస్తున్న ఆ కనిపించని శక్తి ఎవరో.. ఒక్కో సిని మాకు కమీషన్ల రూపంలో ఎన్ని కోట్లు వసూలు చేస్తున్నారో..

అన్ని వివరాలను త్వరలోనే బయట పెడతామన్నారు. ఈ కమీషన్ల దందాపై గవర్నర్ దృష్టి సారించాలని డిమాండ్ చేశారు.

# ఖమ్మంలో కుబేర స్కామ్..

లాగితే అంతర్జాతీయ స్థాయిలో రూ.547 కోట్ల విలువైన సైబర్ క్రైమ్ వెలుగులోకి వచ్చింది. నిందితులు కుబేర సినిమా తరహాలో అమాయకులతో బ్యాంక్ అకౌంట్లు ఓపెన్ చేయించి, వాటి ద్వారా రూ.కోట్లలో ట్రాన్సాక్షన్స్ చేశారు. విదేశాల్లో కాల్ సెంటర్లు నిర్వహిస్తూ, సైబర్ ఫ్రాడ్స్‌కు పాల్పడి రూ.వందల కోట్లు కొల్లగొట్టారు. అలాంటి ఓ పెద్ద ముఠాకు చెక్ పెట్టిన పోలీసులు.. 18 మందిని అరెస్ట్ చేశారు. మరో నలుగురు ప్రధాన నిందితులు పరారీలో ఉన్నారు. త్వరలోనే వారిని కూడా పట్టుకుంటామని ఖమ్మం పోలీస్ కమిషనర్‌సునీల్‌దత్‌ప్రకటించారు. ఆదివారం వీఎం బంజరు పోలీస్‌స్టేషన్‌లో ప్రెస్‌మీట్ పెట్టి, ఈ కేసు వివరాలను వెల్లడించారు.

**ఉద్యోగాల పేరుతో నమ్మించి..**

సత్తుపల్లి, కల్లూరు, వేంసూరు మండలాలకు చెందిన పోట్రు మనోజ్ కల్యాణ్, ఉడతనేని వికాస్ చౌదరి, పోట్రు ప్రవీణ్, మేడ భానుప్రియ, మేడ సతీశ్, మోరంపూడి చెన్నకేశవ అనే ఆరుగురు నిందితులు సత్తుపల్లి ఏరియాకు చెందిన నిరుద్యోగులకు ఉద్యోగాల ఆశ చూపారు. ఉద్యోగం ఇచ్చినట్టు నమ్మించి, వారి పేర్లతో హెచ్‌డీఎఫ్‌సీ, సౌత్ ఇండియన్ బ్యాంకుల్లో కరెంట్ అకౌంట్స్‌ఓపెన్ చేయించారు. ఆ అకౌంట్లకు సంబంధించిన బ్యాంకింగ్ క్రెడెన్షియల్స్ ను తీసుకుని, అదే అకౌంట్‌లో సైబర్ క్రైమ్స్ ద్వారా సంపాదించిన రూ.కోట్లు జమ చేశారు. నిందితులు తమ ఏజెంట్ అయిన వేంసూరు మండలం లింగపాలెంకి చెందిన జొన్నలగడ్డ తిరుమల సాయి, సత్తుపల్లికి చెందిన బాడిస మురళి, మరికొందరి ద్వారా నిరుద్యోగ యువకులను, రైతులను గుర్తించి .. ట్రేడింగ్ చేసుకోవడానికి ఆదాయ పన్ను ఇబ్బందులు ఉన్నాయని తమకు అకౌంట్లు కావాల్సి ఉందని నమ్మించారు. ఒక్కో సేవింగ్ అకౌంటుకు రూ.3 వేల నుంచి రూ.5 వేలు, కరెంటు అకౌంట్‌కు రూ.10 వేల వరకు ఇచ్చి కొందరితో అకౌంట్లను ఓపెన్ చేయించుకున్నారు. అకౌంట్‌కు సంబంధించిన కిట్ రాగానే వారే తీసుకుని, సైబర్ నేరాలకు వాడుకునేవారని దర్యాప్తులో తేలింది. కొద్ది రోజుల కింద హైదరాబాద్‌లో ఓ వ్యక్తిని పెట్టుబడుల పేరుతో రూ.14 కోట్లు మోసం చేసిన కేసులో అరెస్టు చేసిన గనిపిశెట్టి నాగ బ్రహ్మానాయుడు, తాటికొండ పవన్ కల్యాణ్, దాసరి మునిరామ్, జవ్వాజి హరికృష్ణతో పాటు బాడిశ మురళి అతని భార్య నాగలక్ష్మి, చిటికుల సందీప్ తదితరులు వీరికి బ్యాంక్ అకౌంట్లు ఇచ్చి సహకరించినట్లు విచారణలో తెలిసింది.

**టెలిగ్రామ్ గ్రూపుల్లో చేర్చి, అకౌంట్లలో డబ్బులు కొట్టేసి..!**

ఈ కేసులో ప్రధాన నిందితులు.. అంతర్జాతీయ సైబర్ క్రైమ్ నేరస్తులతో జతకట్టారు. కంబోడియా, హైదరాబాద్‌లో కాల్ సెంటర్లు నిర్వహిస్తూ వాటి ద్వారా మ్యాట్రిమోనీ, రివార్డు పాయింట్లు, గేమింగ్, బెట్టింగ్, షేర్ మార్కెట్ లో పెట్టుబడులు, క్రిప్టో కరెన్సీ ట్రేడింగ్ పేరుతో మోసాలకు పాల్పడేవారు. బాధితులు ఎవరైనా వీరి మాటలకు ఆకర్షితులైతే వారిని టెలిగ్రామ్ గ్రూపులలో సభ్యునిగా చేర్చి, తరువాత వారికి మోసపూరిత లింకులు, ఏపీకే ఫైల్స్ పంపి వారి అకౌంట్లో నుంచి డబ్బులు కాజేసేవారు. ఆస్ట్రేలియా సిటిజన్స్ తో పాటు, మన దేశంలోని పలు రాష్ట్రాల్లో అమాయకులను ఇలా మోసం చేశారని పోలీస్‌ఎంక్వైరీలో గుర్తించారు. సైబర్ క్రైమ్ ద్వారా వచ్చిన సొత్తును మొదట వీరి ఏజెంట్ల ద్వారా తెరిపించిన బ్యాంక్ అకౌంట్లోకి మళ్లించి, ఆ తరువాత కరెంట్ అకౌంట్ లోకి ట్రాన్స్‌ఫర్ చేసి, ఆ డబ్బును చైనీస్ ఏజెంట్లు, కంబోడియా ఏజెంట్ల ద్వారా యూఎస్ డాలర్, క్రిప్టో కరెన్సీ రూపంలోకి మార్చినట్లు దర్యాప్తులో తేలింది. విచారణలో నేరస్తులు వాడిన బ్యాంక్ అకౌంట్లను నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ తో పరిశీలించినప్పుడు సదరు బ్యాంకు అకౌంట్లపైన దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలలో వందల సంఖ్యలో సైబర్ క్రైమ్ ఫిర్యాదులు ఉన్నట్లు బయటపడింది.

**స్కామ్ బయటపడిందిలా..**

సత్తుపల్లి మండలం తుంబూరుకు చెందిన మోదుగు సాయికిరణ్ అనే యువకుడు గతేడాది డిసెంబర్ 24న తన ఖాతాలో అనధికారిక లావాదేవీలు జరుగుతున్నట్టు వీఎం బంజరు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విచారణ చేపట్టారు. సాయికిరణ్‌తో 2022లో సైబర్ నేరగాళ్లు పోట్రు మనోజ్ కల్యాణ్, పోట్రు ప్రవీణ్, ఉడతనేని వికాస్ చౌదరి, మోరంపూడి చెన్నకేశవులు బ్యాంక్ అకౌంట్లు ఓపెన్ చేయించారు. వాటి ఆన్‌లైన్ వివరాలను సాయికిరణ్‌కు ఇవ్వకుండా నిందితులే తీసుకున్నారు. ఆ అకౌంట్ల ద్వారా సైబర్ నేరాలకు పాల్పడుతున్నట్టు అనుమానించిన సాయికిరణ్.. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అసలు విషయం బయటపడింది. ఈ కేసులో 15 రోజుల కింద పోట్రు ప్రవీణ్‌ను వీఎం బంజర్ పోలీసులు అరెస్ట్ చేశారు. అతన్ని రెండుసార్లు పోలీస్ కస్టడీలోకి తీసుకొని విచారించి, సైబర్ క్రైమ్ ముఠా వివరాలు సేకరించారు.

**రూ.వందల కోట్లలో లావాదేవీలు..!**

కేసు విచారణలో భాగంగా నిందితులైన ఉడతనేని వికాస్ చౌదరి, పోట్రు మనోజ్ కల్యాణ్ కుటుంబ సభ్యులు, అనుచరుల బ్యాంక్ అకౌంట్లను పరిశీలించిన పోలీసులు షాకయ్యారు. పోట్రు మనోజ్ కల్యాణ్ బ్యాంకు ఖాతాలో రూ.114.18 కోట్లు, అతని భార్య మేడా భానుప్రియ ఖాతాల్లో రూ.45.62 కోట్లు, మనోజ్ కల్యాణ్ బామ్మర్ది మేడా సతీశ్ ఖాతాలో రూ.135.48 కోట్లు, బొమ్మిడాల నాగలక్ష్మి ఖాతాలో రూ. 81.72 కోట్లు, కరీంనగర్‌కు చెందిన తాటికొండ రాజు అనే వ్యక్తికి చెందిన నరసింహ కిరాణం అండ్ డెయిరీ ఖాతాలో రూ. 92.54 కోట్లు, ఉడతనేని వికాస్ చౌదరి ఖాతాలో రూ. 80.41 కోట్ల చొప్పున లావాదేవీలు జరిగినట్లు పోలీసులు గుర్తించారు. ప్రధాన నిందితుల్లో ఒకరైన పోట్రు ప్రవీణ్‌తో పాటు వీరికి సహకరించి బ్యాంకు అకౌంట్లను ఇచ్చిన 18 మంది వ్యక్తులను వీఎం బంజరు పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితులకు సహకరించినందుకు సదాశివపాలెం, సీతారాంపురం, రామానగరం, తుంబూరు గ్రామాలకు చెందిన జుంజునూరి శివక్రిష్ణ, వడ్లమూడి నరేంద్ర, మల్లాది శివ, సాధు పవన సందీప్, సాదు సంధ్య, సాధు లేఖలను అరెస్ట్ చేశారు. లింగపాలెం గ్రామానికి చెందిన జొన్నాదుల తిరుమల, కందుకూరి మణికంఠ, తన్నీరు మహేశ్, గోళ్లమూడి నాగముఖేశ్, కంచపోగు శ్రీనివాస్, రాయల అజయ్ కుమార్, రాయల గోపి, పల్లా గణేష్, రాయల గోపిచంద్, కందుకూరి జగదీశ్, కరీంగనర్‌కు చెందిన తాటికొండ రాజులను కూడా అరెస్ట్ చేశారు. ప్రధాన నిందితులు ఉడతనేని వికాస్ చౌదరి, పోట్రు మనోజ్ కల్యాణ్, అతని భార్య మేడా భానుప్రియ, మేడా సతీశ్ పరారీలో ఉన్నారని.. వారిని త్వరలో పట్టుకుంటామని సీపీ తెలిపారు.

# ఇరాన్‌పై దాడికి అమెరికా సన్నాహాలు

మొదటి పేజీ తరువాయి

ఇందులో 48 మంది భద్రతా సిబ్బంది ఉన్నారు. దాదాపు 10,670 మందిని సైన్యం అరెస్టు చేసింది. మరోవైపు ఇరాన్‌పై సైనిక చర్య అవకాశాల్ని అమెరికా తీవ్రంగా పరిగణిస్తోందన్న వార్తలు పశ్చిమాసియావ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. యుద్ధమేఘాలూ అలముకుంటున్న సంకేతాలనిస్తున్నాయి. ఈ ఆందోళనలకు సంబంధించి ఇరాన్, అమెరికా మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. ఆందోళనకారులకు ఏమైనా జరిగితే తాము రంగంలోకి దిగుతామని పదే పదే హెచ్చరిస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సైనిక చర్య దిశగా సన్నాహాలు చేస్తున్నారని మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. సైనికాధికారులు ఇప్పటికే అధ్యక్షుడితో చర్చించారని సమాచారం. ఇరాన్‌పై చర్య విషయంలో వివిధ ప్రతిపాదనలు ట్రంప్ ముందున్నాయని అధికారులు చెబుతున్నారు. ఇందులో అమెరికా నేరుగా జోక్యం చేసుకోకుండా పరోక్షంగా రంగంలోకి దిగేందుకు వీలైన సూచనలూ ఉన్నాయి. ఈ ప్రతిపాదనలపై ట్రంప్ ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని ఓ అధికారి తెలిపారు. మృతుల సంఖ్య పెరిగితే మాత్రం ఆయన తీవ్ర చర్యలు తీసుకొనే అవకాశం ఉందని అన్నారు.

**ఉగ్ర మూకలు దేశాన్ని నాశనం చేస్తున్నాయి**

ఆందోళనకారులను ఉగ్రవాదులతో ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ పోల్చారు. ఈ మూకలు సమాజాన్నే నాశనం చేయడానికి ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. అదే సమయంలో ప్రజల్లో నెలకొన్న ఆందోళనలను పరిష్కరించటానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. దేశాన్ని అస్థిరపరిచేందుకు ఇజ్రాయెల్, అమెరికా కుట్ర పన్నుతున్నాయని అన్నారు "ప్రజల సమస్యలను పరిష్కరించడం మా కర్తవ్యం. అంతకంటే ముందు అల్లరి మూకలు మొత్తం సమాజాన్ని నాశనం చేయకుండా చూడాలి" అని అధికారిక మీడియా ఇంటర్వ్యూలో పెజెష్కియాన్ తెలిపారు. ఇరాన్ ప్రజలు స్వేచ్ఛ కోసం పరితపిస్తున్నారని, వారికి అండగా ఉంటామని ట్రంప్ తన సొంత సామాజిక మాధ్యమమైన 'ట్రూత్ సోషల్'లో పేర్కొన్నారు. అమెరికా విదేశాంగ శాఖ కూడా కీలక ప్రకటన విడుదల చేసింది. "ట్రంప్‌తో ఆటలాడకండి. ఆయన చెప్పారంటే ఏదో చేస్తారు" అని ఇరాన్‌ను హెచ్చరించింది.

**ఇజ్రాయెల్‌ను లక్ష్యం చేసుకుంటాం..**

ట్రంప్ ప్రకటనపై ఇరాన్ పార్లమెంటు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. 'అమెరికాకు మరణం' అంటూ సభ్యులు నినాదాలు చేశారు. పార్లమెంటు స్పీకర్ మొహమ్మద్ బాకర్ గాలిబాఫ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అమెరికా తమపై దాడి చేస్తే తాము ఇజ్రాయెల్‌ను లక్ష్యంగా చేసుకుంటామని హెచ్చరించారు. పశ్చిమాసియాలోని అమెరికా సైనిక స్థావరాలనూ నాశనం చేస్తామని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలతో ఇజ్రాయెల్ అప్రమత్తమైంది. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుతో సంభాషించారు. ఇరాన్‌లో ప్రజా ఆందోళనలు, సిరియా, గాజాలో పరిస్థితులపై చర్చించినట్లు సమాచారం. ధైర్యవంతులైన ఇరాన్ ప్రజలకు అమెరికా మద్దతు ఉంటుందని సోషల్ మీడియాలో రూబియో ఓ పోస్టు పెట్టారు.ఇరాన్ ఆందోళనలు విదేశాలకు సైతం వ్యాపించాయి. లండన్‌లో ఇరాన్ రాయబార కార్యాలయం వద్ద నిరసనలు జరిగాయి. ఎంబసీ బాల్కనీపైకి ఎక్కి ఇస్లామిక్ రిపబ్లిక్ జెండాను తొలగించిన ఆందోళనకారులు, దాని స్థానంలో 1979 నాటి దేశ పతాకాన్ని ఎగురవేశారు. పారిస్, బెర్లిన్ సహా ఐరోపాలోని ప్రధాన నగరాల్లో సంఘీభావ ర్యాలీలు జరిగాయి.

# 16 నుంచి సీఎం మున్సిపల్ ప్రచారం

కార్యక్రమాలకు శంకుస్థాపనల అనంతరం ఖమ్మం పట్టణంలో నిర్వహించే ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తారు. అనంతరం అక్కడే సీపీఐ వందేళ్ల సభలో పాల్గొంటారు. అదేరోజు సాయంత్రం ములుగు జిల్లా మేడారం చేరుకుని, అక్కడ రాత్రి బస చేస్తారు. 19న ఉదయం 6.30 గంటలకు కొత్తగా నిర్మించిన సమ్మక్క-సారలమ్మ గద్దెలను సీఎం ప్రారంభించి మొక్కులు తీర్చుకుని హైదరాబాద్ చేరుకుంటారు. అదేరోజు సాయంత్రం దావోస్‌కు బయలుదేరి వెళతారు. అక్కడినుంచి 25న అమెరికా వెళతారని తెలుస్తోంది. ఫిబ్రవరి ఒకటో తేదీన రేవంత్ తిరిగి హైదరాబాద్‌కు వస్తారని పార్టీవర్గాలు చెబుతున్నాయి. ఈ కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా ధ్రువీకరించలేదు.

ఒక్కోచోట లక్ష మందితో సభ: ఫిబ్రవరి 3 నుంచి మళ్లీ ఉమ్మడి జిల్లాల్లో వరసగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సభలు ఏర్పాటు చేయనున్నారు. మున్సిపల్ ఎన్నికలకు హైదరాబాద్ మినహా మిగిలిన 9 ఉమ్మడి జిల్లాల్లో ఒక్కోచోట లక్ష మందితో భారీ బహిరంగ సభ నిర్వహించాలనేది కాంగ్రెస్ ప్రచార వ్యూహం. ఈ సభలను విజయవంతం చేయడానికి ఒక్కో లోక్‌సభ నియోజకవర్గం లేదా ఒక ఉమ్మడి జిల్లా పర్యవేక్షణ బాధ్యతలను ఒక్కో మంత్రికి అప్పగించాలని సీఎం ఇప్పటికే సూచించారు. ఈ మేరకు ఏ జిల్లాకు ఏ మంత్రి అనేది పార్టీ ప్రతిపాదనలు సిద్ధం చేసింది. లోక్‌సభ నియోజకవర్గాలకు కాకుండా.. ఉమ్మడి జిల్లాలకు ప్రస్తుతం ఇన్‌ఛార్జి మంత్రులుగా ఉన్నవారికే సభల పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించాలనే యోచనలో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పీసీసీ) ఉన్నట్లు సమాచారం. పీసీసీ రూపొందించిన ప్రతిపాదనలపై ఏఐసీసీ రాష్ట్ర ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, సీఎం రేవంత్‌రెడ్డితో చర్చించిన తరవాత మంత్రుల జాబితాను విడుదల చేస్తామని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ 'ఈనాడు'కు చెప్పారు. మున్సిపల్ ఎన్నికల్లో 90 శాతం వార్డులు, ఛైర్మన్ పదవులు గెలవాలనే లక్ష్యంతో సభలు, ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తామని ఆయన స్పష్టం చేశారు.

## రామగుండంలో800 మెగావాట్ల థర్మల్ పవర్ ప్లాంట్

రామగుండం బహిరంగ సభలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం పేదల ఆత్మగౌరవం, సంక్షేమం, ఉపాధి అవకాశాలు, ప్రాంతీయ అభివృద్ధిపై దృష్టి సారించి ముందుకు సాగుతోందని అన్నారు. గత బీఆర్‌ఎస్ పాలనలో ప్రజల అవసరాలు తీరలేదని చెప్పారు. దొరల మనస్తత్వంతో పరిపాలన జరిగిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసం, ప్రజల చేతే పనిచేస్తోందని అన్నారు. రాష్ట్రంలోని 5.14 లక్షల రెగ్యులర్ ఉద్యోగులకు(సింగరేణి, విద్యుత్ రంగాలతో సహా)కోటి రూపాయల ప్రమాద బీమా కల్పిస్తున్నాం. ఇది కార్మికుల కుటుంబాల భద్రతతో పాటు, ప్రభుత్వంలో పనిచేసే ప్రతి ఉద్యోగి కుటుంబాలకు భరోసా కల్పిస్తున్నామని అన్నారు.

**దేశంలో ఏకైక రాష్ట్రం తెలంగాణ**

ఇండ్లు లేని నిరుపేదలకు ఆత్మగౌరవంతో జీవించేలా రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టాం. ప్రతి శాసనసభ నియోజకవర్గంలో కనీసం 3,500 ఇండ్లు, మొత్తం రూ.22,500 కోట్లతో అమలు చేస్తున్నాం. స్థలాలు లేని వారికి స్థలాలు కూడా అందిస్తున్నామని స్పష్టం చేశారు. రేషన్ కార్డు లబ్ధిదారులకు దొడ్డు బియ్యం ఇచ్చే విధానానికి స్వస్తి చెప్పి, 96 లక్షల కుటుంబాలకు సన్న బియ్యం ఏకధాటిగా పంపిణీ చేస్తున్న దేశంలో ఏకైక రాష్ట్రం తెలంగాణని తెలిపారు. రాష్ట్రంలో దాదాపు 53 లక్షల గృహ వినియోగదారులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ కోసం, పేదలు, మధ్య తరగతి కుటుంబాల తరపున మరియు 29 లక్షల వ్యవసాయ పంపుసెట్ల బిల్లులు ప్రభుత్వమే చెల్లిస్తోంది. ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం ఇప్పటికే రూ.8,600 కోట్లు ఆర్టీసీకి చెల్లించినట్లు గుర్తుచేశారు.

**కాపాడాల్సిన బాధ్యత మనందరిది**

పాదయాత్రలో ప్రజలు కోరిన 800 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ప్రాజెక్టుకు కేబినెట్ ఆమోదం తెలిపిందని అన్నారు. ఉద్యోగాలు, ఆర్థిక అభివృద్ధికి కీలకమని చెప్పారు. సింగరేణి, ఎన్‌టీపీసీ, రామగుండం ఫర్టిలైజర్స్ వంటి ప్రాజెక్టులు గత కాంగ్రెస్ హయాంలోనే తీసుకొచ్చినవి -- గత 10 ఏళ్లలో బీఆర్‌ఎస్ ఒక్కటి కూడా తీసుకురాలేదని అన్నారు. సింగరేణి కాలరీస్ భవిష్యత్తును కాపాడాల్సిన బాధ్యత మనందరిది. ఈ సంస్థలో 42 వేల రెగ్యులర్ ం 40 వేల ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, పరోక్షంగా లక్షలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తుంది. ఉద్యోగులతో పాటు సింగరేణిని కాపాడుకోవడం మన బాధ్యత. సింగరేణి భవిష్యత్తులో రేర్ ఎర్త్ మినరల్స్, మైనింగ్‌లో ముందుండేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

## జమ్మూ కాశ్మీర్‌లో పాక్ డ్రోన్ల కలకలం..

మొదటి పేజీ తరువాయి

వెళ్లాయని అధికారులు వెల్లడించారు. సరిహద్దు అవతల నుంచి భారత గగనతలంలోకి ప్రవేశించిన డ్రోన్లు సున్నితమైన ప్రదేశాలపై కొద్దిసేపు అనుమానస్పదంగా సంచరించాయి.వెంటనే అప్రమత్తమైన భారత సైన్యం కాల్పులు జరపడంతో డ్రోన్లు తిరిగి పాకిస్తాన్ వైపు వెళ్లాయని అధికారులు తెలిపారు. డ్రోన్ల కదలికలతో తర్వాత అనుమానాస్పద పదార్థాలు లేదా ఆయుధాలు ఏవైనా భారత భూభాగంలో జారీ విడిచి ఉండొచ్చనే అనుమానంతో సైన్యం, పోలీసులు, ఇతర భద్రతా సంస్థలు జాయింట్ సెర్చింగ్ ఆపరేషన్ చేపట్టాయి.

సరిహద్దు వెంబడి భద్రతను కట్టుదిట్టం చేశారు. కాగా, గత శుక్రవారం కూడా పాకిస్తాన్ నుంచి వచ్చిన డ్రోన్లు రెండు పిస్టల్స్, మూడు మ్యాగజైన్లు, 16 రౌండ్ల మందుగుండు సామగ్రి, ఒక గ్రెనేడ్ ను భారత భూభాగంలో జార విడిచిన విషయం తెలిసిందే. వెంటనే అప్రమత్తమైన భారత సైన్యం వీటిని స్వాధీనం చేసుకుంది.

## ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ దిశగా భారత్.. మోదీ

మొదటి పేజీ తరువాయి

ఇటీవల రాజకీయ కల్లోలాలను ప్రస్తావిస్తూ పేర్కొన్నారు. రాజ్‌కోట్ లో ఆదివారం నాడు జరిగిన వైబ్రంట్ గుజరాత్ రీజినల్ కాన్ఫరెన్స్ ఫర్ కచ్ అండ్ సౌరాష్ట్ర రీజియన్ లో ప్రధాని మాట్లాడుతూ, రిఫార్మ్, పర్ఫార్మ్, ట్రాన్స్‌ఫార్మ్ అనే విజయ మంత్రమే భారతదేశ వృద్ధిని ప్రతిబింబిస్తోందన్నారు. మౌలిక వసతుల కల్పనతోపాటు ఇండస్ట్రీ-రెడీ వర్క్‌ఫోర్స్ అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. దేశీయ, అంతర్జాతీయ పెట్టుబడిదారులకు గ్రోత్ ఇంజన్‌లా గుజరాత్ మారిందని, కచ్, సౌరాష్ట్ర ప్రాంతాలు అవకాశాలకే పరిమితం కాకుండా దేశ ప్రగతికి బలమైన పునాదిగా మారాయని ప్రశంసించారు. భారతదేశం ప్రపంచం లోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న పెద్ద ఆర్థిక వ్యవస్థ దిశగా తన స్థానాన్ని పదిలం చేసుకుంది. ద్రవ్యోల్బణం అదుపులో ఉంది. వ్యవసాయ ఉత్పత్తులు సరికొత్త రికార్డులు సృష్టించాయి. పాల ఉత్పత్తిలో నెంబర్ వన్ రికార్డు మనదే. వ్యాక్సిన్ల అతి పెద్ద ఉత్పత్తిదారు కూడా ఇండియానే. గత 11 ఏళ్లలో ప్రపంచం లోనే అతిపెద్ద మొబైల్ డేటా వినియోగదారుగా కూడా ఇండియా నిలిచింది అని ప్రధాని తెలిపారు.

మూడురోజుల పర్యటనలో భాగంగా శనివారం నాడు గుజరాత్‌లోని సోమనాథ్‌కు వచ్చిన ప్రధాని ఆదివారం నాడు స్వాభిమాన్ పర్వ్‌లో భాగంగా శౌర్య యాత్రలో పాల్గొన్నారు. సోమనాథ్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. దీనికి ముందు ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి ఘన నివాళు లర్పించారు.

## పీఎస్‌ఎల్వీ- సీ 62 లాంచ్ కు కౌంట్ డౌన్ ప్రారంభం ఇస్రో

మొదటి పేజీ తరువాయి

నామకరణం చేశారు. ఈ శాటిలైట్ భూ పరిశీలనలో అత్యాధునిక సాంకేతికతతో పనిచేయనుంది.

దేశ రక్షణ, విపత్తుల నిర్వహణే కీలకం..ఈ ఉపగ్రహం ద్వారా భూపరిశీలన, దేశ రక్షణ రంగానికి అవసర మైన సమాచారం, వాతావరణ మార్పుల అధ్యయనం, తుఫానులు, వరదలు వంటి ప్రకృతి విపత్తుల పై ముందస్తు హెచ్చరికలు అందించడంలో కీలక పాత్ర పోషించనుంది. ముఖ్యంగా విపత్తుల సమయంలో సమాచారం వేగంగా అందించడం ద్వారా ప్రాణ నష్టాన్ని తగ్గించే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

నేడు (జనవరి 12 న) రాకెట్ ప్రయోగం: ఇస్రో ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం నేడు జనవరి 12 ఉదయం 10:17 గంటలకు పీఎస్‌ఎల్వీసీ 62 రాకెట్ షార్ లోని మొదటి లాంచ్ ప్యాడ్ నుంచి నింగిలోకి దూసుకెళ్లనుంది. ఈ ప్రయోగాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా దేశవ్యాప్తంగా ప్రజలు వీక్షించనున్నారు. షార్‌లో కట్టు దిట్టమైన భద్రత: రాకెట్ ప్రయోగం నేపథ్యంలో షార్ పరిసరాల్లో భారీ భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. సాంకేతిక నిపుణులు, శాస్త్రవేత్తలు ప్రతి దశనూ జాగ్రత్తగా పర్యవేక్షిస్తున్నారు. పీఎస్‌ఎల్వీసీ62 ద్వారా ఈఓఎస్ ఎన్1 (అన్వేషన్) శాటిలైట్ ప్రయోగం భారత అంతరిక్ష రంగానికి మరో గర్వకారణంగా నిలవనుంది. దేశ రక్షణ, వాతావరణ అధ్యయనం, విపత్తుల నిర్వహణలో ఈ శాటిలైట్ కీలక పాత్ర పోషించనుంది. షార్‌లో జరుగుతున్న ఈ ప్రయోగం పై దేశవ్యాప్తంగా తీవ్ర ఉత్కంఠ నెలకొంది.

## ఆలయ పునర్నిర్మాణాన్ని వ్యతిరేకించిన శక్తులు ఇప్పటికీ చురుగ్గానే ఉన్నాయి

మొదటి పేజీ తరువాయి

దురాక్రమణదారులు కేవలం చరిత్రలో పేజీలకే పరిమితమయ్యారని, సోమనాథ్ ఆలయం మాత్రం చెక్కు చెదరకుండా సమున్నతంగా నిలిచిందని కొనియాడారు. వెయ్యేళ్ల తర్వాత కూడా ఆలయం పై జెండా ఎగురుతూనే ఉందని చెప్పారు. భారతదేశ విశ్వాసానికి స్వాభిమాన్ పర్వ్ ప్రతిబింబమని, ఈ ఉత్సవాల్లో పాల్గొనడం తనకు ఒక గొప్ప జ్ఞాపకమని పేర్కొన్నారు. స్వాతంత్ర్యానంతరం సోమనాథ్ ఆలయ పునర్నిర్మాణానికి వల్లభ్ భాయ్ పటేల్ ప్రతినబూనారని, ఆయన చేసిన ఆలయ పునర్నిర్మాణ ప్రయత్నాలను కొందరు అడ్డుకున్నారని విమర్శించారు. సోమనాథ్ పుణ్యక్షేత్రాన్ని సందర్శించాలని భారత తొలి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ అనుకున్నప్పుడు కూడా అభ్యంతరాలు వ్యక్తం చేశారని చెప్పారు. బుజ్జగింపు విధానాలు అనుసరించి కొందరు సోమనాథ్ ఆలయ పునర్నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ తీవ్రవాద ఆలోచనా విధానం ఉన్న వ్యక్తుల ముందు మోకరిల్లారని, ఇవే శక్తులు ఇప్పటికీ మన మధ్య ఉన్నాయని అన్నారు. ఆ శక్తులను ఓడించేందుకు ప్రజలు అప్రమత్తంగా ఉండి ఐక్యమత్యంగా, బలంగా వారి ప్రయత్నాలను తిప్పికొట్టాలన్నారు.

## వేములకొండ శాలివాహన సంఘం కమిటీ ఎన్నిక.

● అధ్యక్షులుగా ఆరూరు మత్స్యగిరి ఎన్నిక.



సీ కే న్యూస్ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 11. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వేములకొండ గ్రామంలో శాలివాహన కుమ్మరి సంఘం ఎన్నిక నిర్వహించినారు సంఘం అధ్యక్షులుగా అరూర్ మచ్చగిరి కార్యదర్శిగా అరూరు రమేష్ ని ఎన్నుకున్నారు.

ఎన్నికను సమర్థిస్తూ బొడ్డుపల్లి వెంకటేశం ఆధ్వర్యంలో వలిగొండ మండలం కుమ్మరి సంఘం అధ్యక్షులు కలిసి శాలువాతో సన్మానం చేసినారు.

తర్వాత వలిగొండ మండలంలో సర్వసభ్య సమావేశానికి హాజరైనారు

## ఏడు లక్షల రూపాయల ఎల్ఓసి చెక్కు అందజేత.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 11.
వలిగొండ మండలం నాగారం గ్రామానికి చెందిన బుంగ సునీల్ కూతురు బుంగ కృపా జాస్మిన్ (రేేఖశీం) పాప అనారోగ్యం తో బాధపడుతున్న పరిస్థితిలో ఉండగా విషయం తెలుసుకుని వెంటనే హా పాపా ఆపరేషన్ కు 7 లక్షల రూపాయలు జవీ గూజ అందచేసి వారి కుటుంబానికి బరోసా ఇచ్చిన స్థానిక మీూా గౌరవ శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి.


## జనవరి 19న యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో జరిగే కార్మిక కర్షక మహాధర్నాను జయప్రదం చేయండి:- తుర్కపల్లి సురేందర్.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 11. దేశంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేస్తూ తీసుకువచ్చిన నాలుగు రెబల్ కోడ్లను రద్దు చేయాలని. జనవరి 19న జరిగే యాదాద్రి బోనగిరి జిల్లా కేంద్రం లో జరిగే కార్మిక కర్షక మహా ధర్నా లో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలనీ సీఐటీయూ జిల్లా సహాయకార్యదర్శి తుర్కపల్లి. సురేందర్ కార్మికుల కు పిలుపు నిచ్చారు ఆదివారం రోజున వలిగొండ మండలకేంద్రం లో జరిగిన కార్మికుల సమావేశం సందర్బంగా సురేందర్ మాట్లాడు తూ :-కేంద్రం లో బీజేపీ ప్రభుత్వం 3సారి అధికారం లో కి వచ్చిన తరువాత కార్మికులు ను, రైతు ల నువ్యవసాయకార్మికుల ను, పేద వాళు ్లు ను ప్రక్కన పెట్టి పెట్టుబడు దారుల ను పెంచి పోషిస్తుదని, ఆధాని, అంబానీ బడా పెట్టు బడుదారు ల శ్రేయస్సు కొరకు కార్మికులు ప్రాణాలు త్యాగం చేసి తెచ్చుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి 4లేబర్ కోడ్ ల ను తీసుకో చింది. అంతేకాకుండా కార్మికుల కు కనీస వేతనాలు పెంచకుండా పని గంటలు పెంచిందని విమర్శించారు. ఖూూ ప్రభుత్వం హయాంలో వామపక్షాల ఎంపీ లు తీసుకొచ్చిన మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ను నిరుకార్చడానికి గాంధీ గారి పేరు మార్చడం, నిధులు రద్దు చేసి రాష్ట్ర ప్రభుత్వం పై నెట్టి వేసిందని, అంతే కాకుండా రైతు ల పొట్ట కొట్టె విద్యుత్ సంస్కరణలు చట్టం తీసుకో చిందని అన్నారు. కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక - కర్షకుల పొట్ట గొట్టే చట్టా లను, 4లేబర్ కోడ్ ల ను రద్దు చేయాలనీ జనవరి 19న జిల్లా కేంద్రం లో జరిగే కార్మిక కర్షక మహా ధర్నా లో కార్మికులు, రైతు లు, వ్యవసాయకార్మికులు, పేద లు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలనీ పిలుపు నిచ్చారు. ఈ సమావేశం లో గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ ఉవర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు :-కొండే. నర్సింహా, హమాలీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు. జన్ని. జంగయ్య భ వన నిర్మాణకార్మికసంగం వలిగొండపట్టణ అధ్యక్షులు మల్గా. బీరప్ప, పోలేపాక. స్వామి, శ్రీరాములు, లలిత, రేణుక, రామలింగం, భానుసుధ, ఇస్తారీ, లక్ష్మయ్య, లక్ష్మమ్మ, జగత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ ,కళ్యాణ్ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య.

● పోతిరెడ్డిపల్లి సర్పంచ్ నాగుల సత్యనారాయణ యాదవ్





సి కె న్యూస్ ఆత్మకూరు ఎం రిపోర్టర్ షేక్ అజిత్:యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ (ఎం).మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల లబ్ధిదారులకు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గ్రామ సర్పంచ్ నాగుల సత్యనారాయణ యాదవ్ చేతుల మీదుగా ఇంద్రాల జయప్రకాష్, తల మనోజ్ లకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎడమ మోహన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు నాగుల ఆనంద్ యాదవ్, భాస్కర్ రెడ్డి ,నాగుల సందీప్ యాదవ్ ,ఇంద్రాల నరసింహ ముక్తాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.


# భద్రాచలంలో ఘనంగా ఔట్‌డోర్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ప్రారంభం.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం ప్రతినిధి, (,సాయి కౌశిక్)జనవరి 11, , స్వామి వివేకానంద జయంతి ని పురస్కరించుకొని భద్రాచలం పట్టణంలోని భగవాన్దాస్ కాలనీ లో నేషనల్ యూత్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా భగవాన్ దాస్ కాలనీలో ఔట్‌డోర్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంబించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా భద్రాచలం సీఐ నాగరాజు పాల్గొన్నారు. ఆయన చేతుల మీదుగా సేవ్ భద్రాచలం యూత్ అనే సామజిక అవగాహన వాల్ పోస్టర్ ని ఆవిష్కరించారు. సీఐ నాగరాజు ఆటగాళ్లతో కొంచెం సేపు బాడ్మిటన్ ఆడి ఆటగాళ్ళను ఉత్తేజపరిచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, యువతలో క్రీడా స్ఫూర్తితో పాటు సమాజం పై అవగాహన పెంచే కార్యక్రమాలు ఎంతో అవసరమని తెలిపారు. భద్రాచలం పట్టణంలో ఎవరైనా గంజాయి అమ్మకం లేదా కొనుగోలు చేస్తే తన పర్సనల్ నంబర్‌కు నేరుగా సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అలాగే గంజాయి బాధితుల కు రక్షణ ఫౌండేషన్ ద్వారా కౌన్సిలింగ్ అందించి తగిన సహకారం అందిస్తామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ ఎస్సై స్వప్న మాట్లాడుతూ, మొబైల్ అడిక్షన్ కూడా యువత భవిష్యత్తుకు తీవ్రమైన ప్రమాదమని హెచ్చరించారు. సోషల్ మీడియా రీల్స్ వల్ల యువత తప్పుదారి పడే అవకాశం ఉందని, అలాంటి వాటికి దూరంగా ఉండి క్రీడలు, చదువు ద్వారా భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. ఈ దిశగా రక్షణ ఫౌండేషన్ చేస్తున్న సేవలు సమాజానికి ఎంతో ఉపయోగ పడతాయని ఆమె పేర్కొన్నారు. సమాజ అవగాహన పెంచే కార్యక్రమాలు చేపడుతున్న డిపో యూత్ సభ్యులను ముఖ్య అతిథులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కుంజా ధర్మారావు,భూక్యా రంగ, చింతిర్యాల రవి, సున్నం భూలక్ష్మి, డా. మల్లేష్, టోర్నమెంట్ నిర్వాహకులు కుంజా సంతోష్, తాళ్ళ రమేష్, తాళ్ళ నాగరాజు, బోళ్ళ కృష్ణ, శీలం నాగరాజు, బత్తుల రమేష్, నరేందర్, బాలు, ఆనంద్, తాళ్ళ శివ, సున్నం వినోద్, కణితి నవీన్, యాలం సురేష్, షేక్ మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు

## గ్రామీణ వైద్యుల జిల్లా అధ్యక్షులుగా పందిళ్ళపల్లి వెంకటేశ్వర్లు...

ధ్రువీకరణ పత్రాన్ని అందించిన సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు శివ వెంకటరెడ్డి...




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),జనవరి 11,అశ్వారావు పేట నియోజకవర్గం లో మున్సిపాలిటీ పరిధిలో మారుతీ నగర్లో తెలంగాణ రాష్ట్ర ఆర్ఎంపీ పిఎంపి పారామెడికల్ అనుభవ వైద్యుల సంఘం జిల్లా సమావేశం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి సంఘ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు శివ వెంకటరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు స్థానిక గ్రామీణ వైద్యులు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సత్యవరపు జగదీష్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో నూతన జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆర్ఎంపి పిఎంపి కమ్యూనిటీ పారామెడికల్ అనుభవ వైద్యుల సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన అధ్యక్షుడిగా పందిళ్ళపల్లి వెంకటేశ్వర్లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ మేరకు సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు వెంకట్ రెడ్డి ఆయనకు నియమాక పత్రాలను అందించారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన పందిళ్ళపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నాతో ఎంతో నమ్మకంతో జిల్లా బాధ్యతలు అప్పజెప్పిన రాష్ట్ర కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని మీరు నాపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా సంఘ శ్రేయస్సు కొరకు అహర్నిశలు కృషి చేస్తానని గ్రామీణ వైద్యులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి కృషి చేస్తానని వారి సమస్యలను పరిష్కరించే దిశగా జిల్లా నాయకత్వంతో కలిసి పని చేస్తానని గ్రామీణ వైద్యులకు ఎటువంటి సమస్యలు వచ్చిన తనను నేరుగా సంప్రదించవచ్చునని 24 గంటలు సంఘ శ్రేయస్సు కొరకు అందుబాటులో ఉంటాను అని వచ్చే సంవత్సరం శ్రీరాములు వారి సన్నిధిలో ఇదే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకుందామా అని అయిన సందర్భంగా తెలిపారు.

## నర్సాపురం గ్రామంలో బీర్ల అయిలయ్య క్యాలెండర్ ఆవిష్కరణ



సి కె న్యూస్ ఆత్మకూరు ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం నర్సాపురం గ్రామంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య నూతన సంవత్సరం క్యాలెండర్ ను కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జక్కుల వెంకటయ్య ఆధ్వర్యంలో ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో కావటి లింగస్వామి యాదవ్, ఏనుగుల ఉప్పలయ్య ,కల్లూరి రమేష్,వలమాల శ్రీను,ఎండి జాకీర్, ఓర్సు ముత్యాలు, ఏనుగుల రమేష్, కావటి నరేష్, మధు, మహేష్,దేవనర్స్,సైదులు, శేఖర్,వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మరి సంఘం సభ్యులు నూతనంగా గెలుపొందిన సర్పంచులు వార్డు నెంబర్లకు ఘన సన్మానం.

బొడ్డు పెల్లి వెంకటేశం సమక్షంలో.










సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 11. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో.

వలిగొండ మండల కుమ్మరి సంఘం సర్వసభ్య సమావేశం అలాగే నూతన గెలిచిన కుమ్మరి సర్పంచులకు వార్డు మెంబర్లకు అలాగే నూతనంగా నియమితులైన కుమ్మరి సంఘం గ్రామ శాఖ అధ్యక్షులకు సన్మాన కార్యక్రమం

వలిగొండ మండల కుమ్మరి సంఘం అధ్యక్షులు గౌరవ శ్రీ బొడ్డుపల్లి వెంకటేశం ఆధ్వర్యంలో నిర్వహించటం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశం యాదాద్రి భువనగిరి జిల్లా కుమ్మరి సంఘం అధ్యక్షులు ఓరుగంటి గోపాల్ ప్రధాన కార్యదర్శి దరుపల్లి ప్రవీణ్ కుమార్ అలాగే మండల కార్యవర్గం తో నిర్వహించడం జరిగింది.

. ఈ కార్యక్రమంలో వలిగొండ మండలం కుమ్మరి సంఘం భవనానికి స్థలము బిల్డింగు మరియు మల్లమాంబ విగ్ర ఏర్పాటు కుమ్మర్లని బిసి బి నుండి బిసి ఏ కు మార్చుట గ్రామ దేవతల ముందు పూజారులుగా ప్రభుత్వమే నియమించుట తదితర అంశాల పైన చర్చించి ఏకా బిప్రాయంగా తీర్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యవర్గం మరియు వలిగొండ మండల 37 గ్రామాల కుమ్మరి కుల బాంధవులతో ఏకాబి ప్రయంగా తీర్మానించి విజయవంతం చేయడం జరిగింది జై కుమ్మర జై జై కుమ్మర

జై మల్లమాంబ.

## అయ్యన్నపాలెంలో ఘనంగా వడ్డే ఓపన్న 119వ జయంతి వేడుకలు...



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ చంద్రుగొండ ప్రతినిధి, (సాయి కౌశిక్),జనవరి 11,మండల పరిధిలోని అయ్యన్నపాలెం గ్రామంలో ఆదివారం వడ్డే ఓపన్న 119వ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. అయ్యన్నపాలెం వడ్డెర యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో యువకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామ కేంద్రంలో వడ్డే ఓపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ.. సమాజం కోసం, వడ్డెర కుల బాంధవుల హక్కుల కోసం పోరాడిన గొప్ప నాయకుడు వడ్డే ఓపన్న అని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, యువత ఆయనను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గ్రామ ప్రధాన కూడలిలో ఓపన్న చిత్రపటాన్ని ఉంచి నివాళులు అర్పించారు. వడ్డే ఓపన్న అమర్ రహే" అంటూ యువత చేసిన నినాదాలతో గ్రామం మారుమోగింది.: ఈ వేడుకల్లో అయ్యన్నపాలెం వడ్డెర యువజన సంఘం సభ్యులు.. కాశి పుల్లారావు సాంబ సత్యం పెద్దారావు రాములు లక్ష్మణ్ దినేష్ శ్రీను రాము దామోదర్ కుల పెద్దలు మరియు మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు.వడ్డెర సామాజిక వర్గ అభివృద్ధికి అందరూ ఐకమత్యంగా పోరాడాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

## ఘనంగా స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 11,భద్రాచలం పట్టణంలోని మార్కెట్ యార్డ్ దగ్గర కిమ్స్ హాస్పిటల్ ఎదురుగా ఏర్పాటు చేసినటువంటి వడ్డే ఓబన్న విగ్రహం దగ్గర వడ్డే ఓపెన్ 219 వ జయంతి ఉత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమం చాలా ఘనంగానూ చాలా ఉత్సాహంగా ప్రముఖులు అందరూ హాజరై నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బండారు నాగేశ్వరరావు అధ్యక్షత వహించగా భద్రాచలం తహసిల్దార్ ధనియాల వెంకటేశ్వరరావు భద్రాచలం సర్పంచ్ పూనం కృష్ణ బీసీ ఐక్యవేదిక డివిజన్ అధ్యక్షులు బొలిశెట్టి రంగారావు మరియు 14 వార్డ్ నెంబరు ఇలమల అశోక్, 19 వ వార్డు నెంబరు తుర్రం మహేష్, భద్రాచలం వడ్డెర సంఘం నాయకులు బండారు రమణయ్య బత్తుల తిరుపతయ్య భక్తుల నరసింహులు బత్తుల ఎరుకలయ్య చల్లా రమణయ్య గుంజి చెన్నకేశవులు దండి రామకృష్ణ బండారు వెంకటరావు బత్తుల రామారావు చంద్రగిరి శీను ఉప్పు రాజు తదితరులు పాల్గొన్నారు

# క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఐక్యత, ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయి.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 11,**సారపాక ప్రాంతంలో నిర్వహించిన జి పి ఎల్ క్రికెట్ టోర్నమెంట్‌కు మద్దతు అందించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇంగువ రమేష్ కి గాంధీనగర్ యువత తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

ఈ సందర్భంగా యువత మాట్లాడుతూ సారపాక ప్రాంత యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా క్రీడల వైపు ఆకర్షించడంలో ఇంగువ రమేష్ చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఐక్యత, ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని గుర్తించి, ఇలాంటి టోర్నమెంట్‌ల కు నిరంతరం సహకారం అందిస్తున్నారని తెలిపారు.

అంతేకాకుండా, పేదవారికి, ఆపదలో ఉన్న వారికి పార్టీలకు అతీతంగా తనవంతుగా సహాయం అందిస్తూ, సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని యువత కొనియాడారు. రాజకీయాలకు అతీతంగా ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఇంగువ రమేష్ గారి సేవలు యువతకు ప్రేరణగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు.



ఇలాంటి కార్యక్రమాలకు భవిష్యత్తులో కూడా ఇంగువ రమేష్ మద్దతు కొనసాగించాలని, యువతతో పాటు గ్రామాభివృద్ధికి ఆయన పాత్ర మరింత పెరగాలని గాంధీనగర్ యువత ఆకాంక్ష వ్యక్తం చేశారు...

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 11.** వలిగొండమండలంలోని దాసిరెడ్డిగూడెం గ్రామంలో లబ్ధిదారులకు ఆదివారం గ్రామ కాంగ్రెస్ నాయకులు గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్లతో కలిసి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. గ్రామానికి చెందిన రాపోలు అనిల్ కు రూ.24 వేలు,రాపోలు విజయ పవన్ కుమార్ కు రూ.60 వేల రూపాయల చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు బాలగోని నరసింహ కొనపురి అనురాధ లింగస్వామి రాపోలు మల్లేశం.కాంగ్రెస్ మండల నాయకులు రాపోలు సుదర్శన్ మాజీ ఉప సర్పంచ్ పాలోజు రాజయ్య గోద అచ్చయ్య కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు కాటం గణేష్ దేవరపల్లి భూపాల్ రెడ్డి నారీ రమేష్ దాసరి శ్రీను రాపోలు సునీల్ అప్పిడి లక్ష్మారెడ్డి రాపోలు విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## టీం తారక్ 2026 క్యాలెండర్ ఆవిష్కరణ...

- ఏజెన్సీలో టీం తారక్ సేవలు మరింత విస్తృతం...
- బ్యానర్లు కట్టడమే కాదు సేవలు కూడా చేస్తాం..
- టీం తారక్ భద్రాచలం



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 11,**భద్రాచలం పట్టణంలోని టీం తారక్ 2026 క్యాలెండర్ ఆవిష్కరణ స్థానిక హరిత టూరిజంలో ఆదివారం ఉదయం అధ్యక్ష కార్యదర్శులు గరిమెళ్ళ సాయి, బాచినేని మణిదీప్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి ఎస్కె అజీమ్, గౌరవ సలహాదారులు విజ్జిగిరి రాజా కిరణ్ పాల్గొని మాట్లాడుతూ... కేవలం సినిమా విడుదలకు బ్యానర్లు మాత్రమే కట్టడం కాకుండా ఎన్టీఆర్ పేరు మీద అనేక సేవా కార్యక్రమాలు చేయడానికి టీం తారక్ సిద్ధంగా ఉందని అన్నారు. రానున్న రోజుల్లో సైతం అనేక సేవా కార్యక్రమాలు చేపడతాం. ముఖ్యంగా బ్లడ్ క్యాంపు లాంటివి ఏర్పాటు చేసి ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి రక్తదానం చేయడంలో టీం తారక్ ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీం తారక్ భద్రాచలం అధ్యక్షులు గరిమెళ్ళ సాయి, కార్యదర్శి బాచినేని మణిదీప్, బాచినేని అనిల్, అరవింద్, కర్రి విజయ్, రజక్, అభిరామ్, మణుగూరు టీం తారక్ అధ్యక్షులు పెంద్యాల వెంకటేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అరూర్ గ్రామంలో బుధవారం14 సంక్రాంతి భోగి పండుగ రోజున సాయంత్రం 4 గంటలకు శ్రీ మల్లికార్జున స్వామి బోనాలు

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 11.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలో అరూరు గ్రామంలో శ్రీ మల్లన్న స్వామి బోనాలు పండుగ ఉన్నందున ముస్తాబు చేస్తున్న యాదవ సంఘం అధ్యక్షులు కసరబోయిన లింగయ్య యాదవ్ మాట్లాడుతూ ఆరూరు గ్రామంలో పూర్వకాలం నుండి సంకురాత్రి భోగి పండుగ 14 తారీకు రోజున శ్రీ మల్లికార్జున స్వామి బోనాలు పండుగ సమర్పిస్తున్నారు అలాగే శ్రీ కసరబోయిన లింగయ్య యాదవ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో ఊరి గ్రామ ప్రజలందరూ శ్రీ మల్లికార్జున స్వామి మరియు మల్లన్న స్వామి గుడి దగ్గరికి రాగలరు యాదవులందరూ సహకరించగలరని పార్థన ఇట్లు యాదవ సంఘం అధ్యక్షులు శ్రీ కసరబోయిన లింగయ్య యాదవ్ అన్నారు

## కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగట్టాలి.

**జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి చుక్కయ్య.**



**సీకే న్యూస్ జనవరి 11 ఆదివారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్.**కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక రైతు,వ్యవసాయ కూలీ,ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు ఎండగట్టాలని జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి చుక్కయ్య ఆరోపించారు. లేబర్ కోడ్స్, విబి రామ్ జి చట్టం,జాతీయ విత్తన,విద్యుత్ సవరణ బిల్లుల రద్దుకై జీపు జాత కార్యక్రమ నిర్వహణలో భాగంగా ఆదివారం ధర్మసాగర్ మండలాన్ని సందర్శించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యవసాయ కూలీల ఉపాధి హామీ పథకాన్ని ఎండు కార్చే విధంగా కొత్త చట్టాలను తీసుకురావడం సరి అయింది కాదని మండిపడ్డారు. వందరోజుల ఉపాధి హామీ పనిని ఇవ్వడమే లేదని, వికసిత్ భారత్ జి రామ్ జి పేరున 150 రోజులు పని దినాలను అందిస్తామని మాయ మాటలు చెప్పడం హేయమైన చర్య అని ఎద్దేవ చేశారు. బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా జరిగే ఆందోళనలో కార్మికులు రైతులు వ్యవసాయ కార్మికులు ప్రజలు ప్రజాస్వామ్యవాదులు భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా మహిళ నాయకురాలు నిడికొండ రజిత, వ్యవసాయ శాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కలెక్టరేట్ ఏవో కారుమంచి .



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**మండల పరిధిలోని చింతకాని గ్రామానికి చెందిన మాతంగి లూకాస్, రేణుక దంపతులకు ఖమ్మం కలెక్టరేట్అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కారుమంచిశ్రీనివాసరావు దంపతులు ఆశీర్వదించారు. కార్యక్రమంలో మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు ,ఏఎస్ఐ లక్ష్మణ్ చౌదరి,చింతకాని సర్పంచ్ కిలారి మనోహర్, మండల కాంగ్రెస్ నాయకులు కూరపాటి కిషోర్, కొప్పుల గోవిందరావు, కిలారి జగన్ మోహన్ రావు, కిలారి సరోజినీ ఆలస్యం బసవయ్య, మండలటిఆర్ఎస్ నాయకులు మంకెన రమేష్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తేలు కుంట్ల శ్రీనివాసరావు , జాన్ మియా వివిధ రంగాల ప్రముఖులు అంబటి శాంతయ్య, చిట్టూరి నరేష్, గార్లపాటి రమేష్, కాశి బోయిన రామారావు, చావా అరుణ్ కుమార్,వెన్నబోయినసురేందర్,లింగంరాంబాబు ,పెరికనందు, మంద శివకుమార్, అలవాలవెంకటనరసయ్య,చిలువేరుసైదులు, ఆలస్యం శంకర్, నెల్లూరు రమేష్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు.

**సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 11.** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో కలెక్టర్ ఆఫీసులో అడిషనల్ కలెక్టర్ ఆధ్వర్యంలో ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు నిర్వహించినారు. చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు ఈ కార్యక్రమంలో పైల్వాన్ పురం ఉపసర్పంచ్ పల్లపు శ్రీకాంత్ చోల్లేరు ఉపసర్పంచి బొంత సుధాకర్ పల్లపు నరేష్ జి యోగేందర్ డి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## జాతీయస్థాయి రగ్బీ పోటీలకు మెదక్ నుండి 11 మంది ఎంపిక, కోచ్ కర్ణం గణేష్, వెల్లడి



**జనవరి 11 (సీ కే న్యూస్) చేగుంట**

చేగుంట / ఆదివారం నాడు రంగారెడ్డి జిల్లా బోయిన్పల్లి లోని స్కై ఫుట్బాల్ అకాడమీ లో జరిగిన రాష్ట్రస్థాయి అండర్ 15 బాల,బాలికల పోటీలలో రాష్ట్రంలోని 13 జిల్లాలు పాల్గొనగా బాలికల విభాగంలో మెదక్ జిల్లా బాలికల టీం రెండవ స్థానం కైవసం చేసుకుని వెండి పతకం సాధించగా, బాలుర విభాగంలో 3 స్థానం సాధించి కాంస్య పథకం కైవసం చేసుకొన్నారు. బాలికల విభాగం నుండి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనవారు హరిణి సింగ్, కీర్తన, నందిని, అర్చన, వర్షశ్రీ, లావణ్య, రక్షిత ఎంపికవ్వగా బాలుర విభాగం నుండి విష్ణు, కెవిన్, రఘునందన్, వేణుగోపాల్ జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. బాలికల జాతీయ స్థాయి పోటీలు ఈనెల 15 నుంచి 17వ తేదీ వరకు ఒడిశా రాష్ట్రం భువనేశ్వర్ లోని కళింగ యూనివర్సిటీలో ఉండగా బాలుర పోటీలు 19 నుండి 21 వరకు కళింగ యూనివర్సిటీలోనే జరుగుతాయని కోచ్ కర్ణం గణేష్ రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా రగ్బీ కోచ్లు, నవీన్,మహేష్ పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం శ్రీరామ నూతన కార్యవర్గం ఘన ప్రమాణ స్వీకారం

- సేవా సంకల్పంతో ముందడుగు:ప్రెసిడెంట్ చల్లగుళ్ళ నాగేశ్వరరావు, కార్యదర్శి భూక్యా రంజిత్ నాయక్..




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),జనవరి 11,**

సేవే లక్ష్యంగా, సమాజ సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం శ్రీరామ నూతన కార్యవర్గం భద్రాచలం పట్టణంలో ఘనంగా ఏర్పాటైంది. పట్టణంలోని కమ్మసేవ సమితి సత్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నూతన సభ్యులతో పాటు కార్యవర్గ సభ్యులకు అమృతపల్లి కోటేశ్వరరావు ప్రమాణ స్వీకారం చేయించారు.

లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం శ్రీరామ నూతన కార్యవర్గంలో
అధ్యక్షుడిగా చల్లగుళ్ళ నాగేశ్వరరావు
కార్యదర్శిగా భూక్యా రంజిత్ నాయక్
ట్రెజరర్ గా భరత్ కుమార్
ఎంపికయ్యారు. వీరితో పాటు పలువురు నూతన సభ్యులు కూడా ప్రమాణ స్వీకారం చేసి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములయ్యారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా
డిస్ట్రిక్ట్ గవర్నర్ మదన్ మోహన్ రేపాల , జోన్ చైర్మన్ కురిచేటి శ్రీనివాసరావు, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ కమల రాజశేఖర్, సెక్రటరీ మోర్తాల సిద్ధారెడ్డి హాజరై నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

లయన్స్ క్లబ్ సభ్యులు అడుసుమిల్లి జగదీశ్, రామలింగేశ్వరరావు, భీమవరపు వెంకటరెడ్డి, బాలనర్స రెడ్డి, తిప్పన సిద్ధులు, చావా లక్ష్మీనారాయణ, పరిమి సోమేశేఖర్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ప్రమాద బాధితులకు లయన్స్ క్లబ్ అండ////

కార్యక్రమం అనంతరం లయన్స్ క్లబ్ మానవీయతను చాటుకుంది. రోడ్డు ప్రమాదంలో కాలు, తుంటి విరిగిన సొల్లేటి స్టాలిన్ వైద్య చికిత్స నిమిత్తం లయన్స్ క్లబ్ భద్రాచలం మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ శ్రీరామ సంయుక్తంగా రూ.20,000/- ఆర్థిక సహాయం లయన్ పెద్దల సమక్షంలో అందజేశారు.

అలాగే సారపాకకు చెందిన చిన్నారి మంటల్లో పడి గాయపడిన ఘటన నేపథ్యంలో క్లబ్ సభ్యులు జిందా సిఫారస్సు మేరకు ఆ చిన్నారి వైద్య చికిత్స నిమిత్తం తల్లిదండ్రులకు రూ.20,000/- ఆర్థిక సహాయం లయన్స్ క్లబ్ సభ్యులు అందజేశారు.

జిల్లాలోనే నెంబర్ వన్ క్లబ్‌గా నిలిపేందుకు కృషి:ప్రెసిడెంట్ చల్లగుళ్ళ నాగేశ్వరరావు ,కార్యదర్శి భూక్యా రంజిత్ నాయక్

ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు చల్లగుళ్ళ నాగేశ్వరరావు, కార్యదర్శి భూక్యా రంజిత్ నాయక్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో వైద్య శిబిరాలు, రక్తదాన శిబిరాలు, పేద విద్యార్థులకు విద్యా సహాయం, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తూ, లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం శ్రీరామను జిల్లాలోనే నెంబర్ వన్ క్లబ్‌గా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు

## పూసం కిరీటల్లో మరో కలికితురాయి...

**విశిష్ట సేవారత్న అవార్డు ప్రధానం...**





**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),జనవరి 11,**పూసం రవికుమారి... అంటే తెలియని వారు ఉండరేమో, తాను ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నప్పుడే ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రస్తుతం విశ్రాంతి జీవితం గడుపుతున్న ఆమె ఊరకనే ఉండకుండా విశిష్ట సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, తన గానంతో ప్రజల మెప్పును పొందుతున్నారు. తాజాగా సేవకు మారు పేరు అయిన ఆమె కిరీటంలో మరో కలిగితురాయి చేరింది. ఇప్పటికీ ఆమె చేసినవిశిష్ట సేవలకు గాను ఎన్నో అవార్డులు వరించాయి. తాజాగా ఆదివారం కమ్మ వారి సేవా సత్రంలో జరిగిన ఓ కార్యక్రమంలో తెలుగు రత్నాలు అనే సాంస్కృతిక సంస్థ, ఉషోదయ ఫౌండేషన్ అనే సంస్థ తెలుగు సాహిత్య గాన మంజరి పురస్కారం తో పాటు సమాజ సేవలో విశిష్ట సేవలు అందించిన రవి కుమారికి తాళ్లూరి పంచాక్షరయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తాళ్లూరి పంచాక్షరయ్య తో "విశిష్ట సేవా రత్న "అవార్డు ను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనకు అవార్డును అందించిన డాక్టర్ యు వి వెంకటరత్నం, డాక్టర్ ధనాషి ఉషారాణి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డు అందుకోవడం ద్వారా తన బాధ్యత మరింత పెరిగిందని, మరిన్ని సేవలు చేసేందుకు కృషి చేస్తానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి గాదే తులసీదాస్, గోళ్ళ భూపతి రావు తదితరులు పాల్గొన్నారు.

## సజ్జలతో బూరెలు.. లడ్డూలు.. జస్ట్ 20 నిమిషాల్లో రడీ.. తయారీ విధానం ఇదే..!




**హైదరాబాద్** సంక్రాంతి పండుగంటే చాలు ప్రపంచంలో ఎక్కడ ఉన్నా... కుటుంబసభ్యులు .. దగ్గరి బంధువులందరూ కలిసి ఒక్కచోట చేరి సంబరాలు చేసుకుంటారు. ఇలా అందరూ ఒకే చోట చేరినప్పుడు ఇంట్లో అమ్మమ్మలు.. బామ్మలు వెరైటీ వంటకాలు ట్రై చేస్తారు. హెల్దీగా రుచిగా ఉండే సజ్జలతో బూరెలు.. లడ్డూలను ఎలా తయారు చేయాలో ఈ స్టోరీలో తెలుసుకుందాం. . .!

**సజ్జల బూరెలు తయారీకి కావలసినవి**

**సజ్జలు – ఒక కిలో**

**బెల్లం తురుము – అరకిలో**

నువ్వులు– పావు కప్పు

ఇలాచీ పొడి– అర టీ స్పూన్

ఎండు కొబ్బరి పొడి– పావు కప్పు

సాబుదానా (సగ్గుబియ్యం) –ఒక టేబుల్ స్పూన్

ఉప్పు– తగినంత

నెయ్యి లేదా నూనె – సరిపడా

**సజ్జల బూరెలు తయారీ విధానం**

సజ్జలు, సాబుదానా కలిపి మెత్తగా పిండి పట్టాలి. బెల్లం తురుమును నీళ్లలో కొద్ది సేపు నానబెట్టాలి తర్వాత సజ్జ పిండిలో ఈ బెల్లం నీళ్లు పోసి ఉండలు కట్టకుండా కలపాలి. తరువాత దాంట్లో ఎండు కొబ్బరిపొడి, దోరగా వేయించిన నువ్వులు ఇలాచీ పొడి వేసి బాగా కలపాలి. ఆపైన పిండిని చిన్నచిన్న ఉండలుగా చేయాలి. వాటిని చేతుల్లోకి తీసుకుని బూరెలుగా వత్తాలి తర్వాత స్టవ్వైన్లో నెయ్యి వేసి లేదా నూనె వేడి చేయాలి.

ఒకేసారి రెండు, మూడు బూరెలను డీప్ ఫ్రై చేసుకుంటే సరి పండుగ పూట సజ్జ బూరెలు తింటే స్పెషల్ గా ఉంటుంది

**సజ్జ లడ్డూ తయారీకి కావలసినవి**

సజ్జపిండి– రెండు కప్పులు

బెల్లం తురుము– ఒకటిన్నర కప్పు

ఎండు కొబ్బరి తురుము – అర కప్పు

ఇలాచీ పొడి – అర టీస్పూన్

నెయ్యి సరిపడా

**సజ్జ లడ్డూ తయారీ విధానం**

సజ్జ పిండిని నెయ్యిలో దోరగా వేగించాలి. ఒక పెద్ద గిన్నెలో పిండి, బెల్లం తురుము, ఎండు కొబ్బర్ తురుము, ఇలాచీ పొడి వేసి బాగా కలపాలి.

తర్వాత వేడిగా ఉన్న నెయ్యిని పిండిలో వేసి బాగా కలపాలి. కావాలంటే కొన్ని గోరువెచ్చని పాలు కూడా పోసుకోవచ్చు.

చివరగా పిండి ముద్దని చేతుల్లోకి తీసుకుని లడ్డూలు కట్టాలి. వీటిని నాలుగు గంటలు అరబెట్టి, తర్వాత గాలి దూరని డబ్బాలో నిల్వ చేసుకుంటే తాజాగా ఉంటాయి.. ఇవండీ సంక్రాంతి స్పెషల్స్?

## సంక్రాంతి పండుగ.. గంగిరెద్దుల విన్యాసాలు.. హరిదాసుల రూపంలో విష్ణుమూర్తి ఆశీర్వాదాలు..



కొత్త సంవత్సరంలో హిందువులు జరుపుకొనే ఫస్ట్ పండుగ.. పెద్ద పండుగ.. సంక్రాంతి పండుగ. ఇది జానపదుల పండుగ, కష్టపడి పండించిన పంటలు ఇళ్లకు చేరే సమయంలో చేసుకునే సంబురం. అన్నింటికి మించి పర్యావరణాన్ని పూజించుకునే వేడుక. గంగిరెద్దుల ఆటలతో, హరిదాసుల సంకీర్తనలతో, అమ్మాయిల గొబ్బి పాటలతో, కొత్త అల్లుళ్ళ రాకతో ఊరంతా సందడిగా మారే రోజు సంక్రాంతి.

**సంక్రాంతి పండుగ గంగిరెద్దుల హడావిడి**

సంక్రాంతి పండుగలో చెప్పుకోవాల్సిన ప్రత్యేకత గంగిరెద్దుల హడావిడి. వాటిని ఆడించేవాళ్లు ... గంగిరెద్దులతో వీధుల్లో తిరుగుతూ, డోలు, సన్నాయి వాయిస్తారు. అందుకు అనుకూలంగా గంగిరెద్దులతో ఆటలు ఆడిస్తారు. మోకాళ్ల మీద వంగి, వాళ్ల గుండెలపై కాళ్లు పెట్టి గంగిరెద్దులు ఆడుతుంటే చూడముచ్చటగా ఉంటుంది. 'అయ్యగారికి దండం పెట్టు, అమ్మగారికి దండం పెట్టు' అని వాళ్లు చెప్తుంటే ఎద్దులు చేసే విన్యాసాలు ఆకట్టుకుంటాయి. ఎద్దుల మోపురాన్ని శివలింగంలా భావిస్తారు. దానిని రంగురంగుల దుస్తులతో అలంకరిస్తారు. కాళ్లకు గజ్జెలు కడతారు. ఈ పండుగరోజు గంగిరెద్దులు ఇంటి ముందు వచ్చి నిలబడటాన్ని జానపదులు శుభంగా భావిస్తారు. వ్యవసాయానికి ఆధారమైన ఎద్దుకు సంతోషంగా కానుకలు ఇచ్చి పంపిస్తారు. కానీ, ప్రస్తుతం సిటీల్లోనే కాదు గ్రామాల్లోనూ గంగిరెద్దులను ఆడించే వాళ్లు తగ్గిపోతున్నారు. ఒకప్పుడు జనవరి మొత్తం కనిపించే వాళ్లు, ఇప్పుడు పండుగ మూడు రోజుల్లో కూడా అక్కడక్కడ కనిపిస్తున్నారు.

హరిదాసులుముఖం మీద తిరునామాలు. కాళ్లకు గజ్జెలు. చేతిలో చిడతలు, నెత్తిమీద రాగితో చేసిన పాత్ర పెట్టుకొని సంక్రాం తికి హరిదాసులు తిరుగుతుంటారు. చిడతలు వాయిస్తూ, కీర్తనలు పాడుతూ. వాటికి అనుకూలంగా అడుగులు వేస్తూ ప్రతి వాకిలికి వెళ్తారు. అందరూ తమ స్థాయిని బట్టి హరిదాసుకు బియ్యం. కూరగాయలు, డబ్బుల రూపంలో దానం చేస్తారు. హరిదాసును విష్ణు మూర్తికి సంకేతంగా భావిస్తారు. తల మీద ఉండే గిన్నెను భూమికి ప్రతీక అని చెప్తారు. లోకంలో ఉండే సుఖాలకు లొంగిపోయి దేవుడిని మర్చిపోవద్దని హరిదాసు కీర్తనలు పాడతాడు. అలాగే ఎక్కువ. తక్కువ అనే తేడా లేకుండా అందరూ సమానమని చాటిచెప్పే హరిదాసు కీర్తనల్లో, రూపంలో ఉంటుంది.

# సంక్రాంతి పెద్ద పండుగ .. ఇండియాలో ఎక్కడ ఎలా జరుపుకుంటారు..! ప్రాధాన్యత.. విశిష్టత ఇదే..!

**సంక్రాంతి పండగను దేశ వ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటారు. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు.. దేశమంతటా ఈ పండుగను జరుపుకుంటారు. అయితే వివిధ రాష్ట్రాల్లో వివిధ పేర్లతో .. వివిధ ఆచారాలు..పద్ధతులతో అక్కడి ప్రజలు సంక్రాంతి పండగను సెలబ్రేట్ చేసుకుంటారు. ఏ రాష్ట్రంలో ఎలా సంబరాలు చేసుకుంటారు. సంక్రాంతి పండుగను ఏ పేరుతో పిలుస్తారో తెలుసుకుందాం. . .!**



సంక్రాంతి పండుగలకు పెద్ద పండుగ.. అందరూ సంబరాలు చేసుకుంటారు. సంక్రాంతి అంటే పంటల పండుగ... పెద్దల పండుగ... పశువుల పండుగ. బీడు నేలను పంటల సిరిగా మార్చిన అన్నదాతలకు తొలి పండుగ.

**తెలుగు రాష్ట్రాల్లో....**

తెలుగు వారికి పెద్ద పండగ సంక్రాంతి పండగ. పర్వదినంగా గుర్తింపు పొందిన సంక్రాంతి రోజున ప్రతి లోగిలి మెరిసిపోతుంది.రంగు రంగుల ముగ్గులు, వాటిపై గొబ్బెమ్మలతో ఆహ్లాదకరంగా కనిపిస్తుంది. హరిదాసు కీర్తనలు, గంగిరెద్దుల విన్యాసాలు ఆధ్యాత్మికతను వెదజల్లుతాయి. దీనికి తోడు నోరూరించే పిండివంటల ఘుమఘుమలు... తెలంగాణలో సకినాలు, మురుకులు వంటి పిండి వంటలు చేస్తారు. గాలి పటాలు ఎగురవేస్తూ కేరింతలు కొడతారు. ఆంధ్రాలో సున్నుండలు, జంతికలు, గారెలు, కజ్జికాయలు వంటి రక రకాల పిండి వంటలు తయారు చేస్తారు. ఆంధ్రాలో .. కోడిపందాలతో ఫుల్? ఎంజాయి చేస్తారు. ఉన్నత స్థాయి వ్యక్తులు కూడా ఈ పందాల్లో పాల్గొంటారు.

తమిళనాడులో.. సంక్రాంతి పండుగను నాలుగు రోజులు జరుపుకుంటారు. ఇక్కడ సంక్రాంతిని పొంగల్ అని అంటారు. రెండో రోజున థై పొంగల్‌ను ఘనంగా నిర్వహిస్తారు. సంక్రాంతి రోజున కొత్త పాత్రలో పాత బియ్యం, బెల్లం, పాలు కలిపి పొయ్యిమీద పొంగించి, ఆ తర్వాత నైవేద్యం చేసి, సూర్యుడికి సమర్పిస్తారు. అ తర్వాత రోజున పశువులను పూజిస్తారు. పొంగల్ రోజున చెక్కర పొంగల్ వంటకాన్ని తయారు చేస్తారు. బియ్యము, బెల్లము, పాలు, సగ్గుబియ్యము మొదలగు వాటి కలయికతో చేయబడు ఒక వంటకం. తమిళంలో 'పొంగ్ల అనే పదానికి ప్రవహించడం అని అర్థం. అందుకని ఈ పొంగల్ ఉడికి, కాస్త పొంగి పొర్లడం ఆనవాయితీ. కేరళలో.. సంక్రాంతి రోజున మకర విళక్కును ఘనంగా నిర్వహిస్తారు. శబరిమలలో అయ్యప్పస్వామిని దర్శించుకునేందుకు దూరప్రాంతాల నుంచి ఎంతో మంది భక్తులు వస్తారు. ఈ సందర్భంగా కొబ్బరితోటల్లో పూజలు చేస్తారు. అనంతరం మిఠాయిలు పంచి పెడతారు. కేరళలో సంక్రాంతి సందర్భంగా అవియల్ కూర ఫేమస్.

మధ్యప్రదేశ్‌లో ... సంక్రాంతి పండగను సుఖరాత్‌గా పిలుస్తారు. తెల్లవారుజామునే స్నానం ఆచరించి గోవులను పూజిస్తారు. కొత్తపంటల్ని ఇంటికి తీసుకొచ్చి పిండి వంటలు చేసి దేవునికి నైవేద్యంగా సమర్పిస్తారు. రకరకాల మిఠాయిలను పంచుకోవడం సుఖరాత్ ప్రత్యేకత.

మహారాష్ట్రలో.. సంక్రాంతి పేరుతోనే వేడుకలు నిర్వహిస్తారు. తిల్‌గుల్ పేరిట నువ్వులతో చేసిన రంగురంగుల హల్వాను పంచుకుంటారు. . కొత్తగా పెళ్లయిన వాళ్లు పసుపు కుంకుమలతో పాటు తాంబూలాలతో బహుమతులు అందిస్తారు. ఈ సంప్రదాయాన్ని హల్దీకుంకుమ్ అంటారు. సంక్రాంతి రోజున మహారాష్ట్రలో పూరన్ పోలీలు అనే వంటకాన్ని తయారు చేస్తారు. ఇవి భక్ష్యాల వలే ఉంటాయి. బెల్లంతో శెనగపప్పు వేసిన పూర్ణాన్ని రుబ్బుకుని మైదాలోపల స్టఫ్ చేసి చపాతీలా వత్తి చేసే పూరన్ పోలీలను మహారాష్ట్రలో సంక్రాంతికి వండుకుంటారు.

ఉత్తరప్రదేశ్‌లో.. కిచెరీ పేరుతో సంక్రాంతి పండుగ జరుపుకుంటారు. గంగ, యమున, సరస్వతి నదీ సంగమమైన అలహాబాద్‌కు వేల సంఖ్యలో ప్రజలు వచ్చి నదీస్నానాలు ఆచరిస్తారు. పిండి వంటలు, మిఠాయిలను బంధువర్గాలకు పంచి పెట్టి పండుగ చేసుకుంటారు.

పశ్చిమ బెంగాల్?లో.. సంక్రాంతిని పోష్ సంక్రాంతిగా చేసుకుంటారు. ఇక్కడ సంక్రాంతి రోజున సంప్రదాయ వంటకమైన పతిషప్తాను వండుకుంటారు. పతిషప్తా రెండు రకాల్లో నోరూరిస్తుంది. క్రిస్పీ క్రేప్ గా తయారు చేసేందుకు ఆల్ పర్పస్ ఫ్లోర్, స్వీట్, బెల్లం, కొబ్బెర లేదా ఖోయాతో నింపి చేస్తారు. దీన్ని మళ్లీ కండెన్స్ మిల్క్ లో ముంచుతారు.

పంజాబ్, కశ్మీర్‌లో.. సంక్రాంతి పండగను లోహ్రి పండుగగా జరుపుతారు. పంజాబ్‌లో భోగి రోజున మంటల్లో చెరకు గడలు, మిఠాయిలు, బియ్యం వేస్తారు. ఆ మంటల చుట్టూ భాంగ్రా డ్యాన్స్ చేస్తారు. అలాగే సంక్రాంతి రోజున నదీ స్నానం ఆచరించి.. నువ్వుల నూనెతో దీపాలు వెలిగిస్తారు. ఖీర్, పాప్‌కార్న్‌ను సూర్యభగవానుడికి నైవేద్యంగా సమర్పిస్తారు. కశ్మీర్‌లో పవన్ యజ్ఞాస్ పేరుతో భోగి మంటలు వేస్తారు. సంక్రాంతి రోజున నువ్వులు, పల్లీలు, బెల్లం కలిపి చేసే పదార్థాల్ని నైవేద్యంగా సమర్పిస్తారు.

**పలు రకాల పేర్లు..వంటకాలు..**

కర్ణాటకలో సుగ్గీ, ఒడిశాలో మకర చౌలా, అసోంలో మాఘ్‌బిహూ, మహర్‌దొమిహి పేర్లతోనూఢిల్లీ, జార?ండ్, హర్యానా, బిహార్‌లలో సక్రాత్, గోవాలో సంక్రాంత్, గుజరాత్‌లో ఉత్తరాయణ్ సంక్రాంతి, హిమాచల్ ప్రదేశ్‌లో మఘసాజీ అని... ఇలా పలు ప్రాంతాల్లో పలు పేర్లతో పర్వదినాన్ని చేసుకుంటారు. మూడునాలుగు రోజులు అంతా ఆనందంగా గడుపుతారు. హర్యానా, ఢిల్లీ, పంజాబ్ రాష్ట్రాల్లో సంక్రాంతికి విధిగా చిక్కీలు చేసి తింటారు. డార్జిలింగ్ లోని హిమాలయ ప్రాంతాలలో ఈ పండుగను మాగీ సక్రతి అని పిలుస్తారు

## సంక్రాంతి పండుగ.. అనుబంధాల పండుగ..! పొంగల్ ఫెస్టివల్ సందేశం ఇదే..!




సంక్రాంతి సంబరాల్లో నిండు తెలుగుతనం..సంక్రాంతి అంటేనే ఉత్సాహం, ఆనందం, ఐక్యత. అలాంటి పండుగను ముందుగానే గ్రామ స్థాయిలో జరుపుకోవడం ప్రత్యేకతగా నిలిచింది. మకర సంక్రాంతిని తెలుగునాటనే కాకుండా, దేశవ్యాప్తంగా జరుపుకొంటారు.

సంక్రాంతి వేడుకలు జరుపుకోవడంలో ఒక్కో ప్రాంతానిది ఒక్కో పద్ధతి. సంక్రాంతికి ముందురోజున భోగి మంటలు వేయడం, సంక్రాంతి రోజుల్లో ముంగిళ్లలో ముగ్గులు వేయడం దేశవ్యాప్తంగా కనిపిస్తుంది. ఇంతటి విశిష్టత కలిగిన సంక్రాంతి పండుగ సందేశాన్ని ఈ స్టోరీలో తెలుసుకుందాం. . .!

**పండగ సందేశం**

మనకు ఎన్ని పండుగలు ఉన్నా, సంక్రాంతి పండుగ ప్రత్యేకమైనది. సంక్రాంతి అంటేనే సందడి అనేంతగా తెలుగునాట సంక్రాంతి సంబరాలు ప్రసిద్ధి పొందాయి. సంక్రాంతి పండుగ అనుబంధాలను పెంచుతుంది. ఈ పండుగ అనేక సందేశాలను ఇస్తుందని పెద్దలు చెబుతారు. సంక్రాంతి శంకర అనే పదం నుంచి వచ్చిందని అంటారు. శంకర.... అంటే కదలిక అనే అర్థం. ప్రాణం ఉంటేనే కదలిక ఉంటుంది. గ్రహాల కదలిక వల్లే సృష్టి నడుస్తుంది. భూమి కూడా తన చుట్టూ తాను తిరుగుతూ, సూర్యుడి చుట్టూ తిరుగుతుంది. మకర సంక్రాంతిలో ...మకరం....అంటే ....మొసలి.... అని అర్థం. నీళ్లలో మొసలి పట్టుకుంటే వదలదు. సుఖాలకు అలవాటుపడిన మనిషి... మొసలి నోటిలో చిక్కుకున్న వాడితో సమానం. దాని తాలూకు బాధలనుంచి తప్పించుకోలేడు..

మనిషి కూడా ఎప్పుడూ కదలిక లేకుండా నిశ్చలంగా ఉండిపోకూడదు. జీవి కదలిక ఉత్సవం లాంటిదనే చెప్పడమే ఈ సంక్రాంతి పండుగ చెప్పే రహస్యం. ప్రస్తుతం మనుషుల జీవితాల్లో ఏదో ఒక ఆందోళన సాధారణం అయిపోయింది. జీవితంలో చెడు కానీ, మంచి కానీ చిన్న మార్పు వచ్చినా తట్టుకునే శక్తి ఉండటం లేదు. శారీరక, మానసిక రోగాల బారిన పడుతున్నారు. మనసు, శరీరాల్లో కదలిక లేకుండా ఉండే కన్నా. ఎప్పటికప్పుడు మార్పును తీసుకోగలగాలని ఈ పండుగ మనకు సందేశమిస్తుంది.

సంక్రాంతి రోజు గుడికి వెళ్లి శివుడికి అభిషేకం చేస్తారు. కొందరు నదుల్లో స్నానం చేసి, ఉపవాసం ఉంటారు. అందుకే సంక్రాంతి పండుగని శత్రువులు... మిత్రులు అనే తేడా లేకుండా అందరూ కలిసి జరుపుకోవాలని పెద్దలు చెప్తారు

**అనుబంధాల కాంతి**

తాతయ్యలు, బామ్మలు 'పొద్దెక్కుతోంది.. ఇక లేవండిరా... రండి ఫ్రెష్? గా స్నానం చేయండి.. కొత్త బట్టలు వేసుకోండి .. అని పూర్వకాలంలో సంక్రాంతి పండుగ హడావిడి అంతా ఇంతా కాదు. అమ్మా.. నాన్నలు.. అక్కాబావలు, బాబాయి పిన్ని... అందరూ ఒకదగ్గర చేరి.. ముచ్చట్లు పెడుతుంటారు. ఒకరిపై మరొకరు సెటైర్లు వేసుకుంటారు. వాళ్ల జీవితాల్లో చిన్నప్పుడు జరిగిన సంఘటనల గురించి బోలెడు కబుర్లు చెప్పుకుంటుంటారు.

చిన్న పిల్లలంతా కొత్త బట్టలు వేసుకుని అల్లరి చేస్తుంటారు. వంటింట్లో అత్తలు.. పిన్నిలు.. అక్కలు.. బంధువులు ముచ్చట్లలో మునిగి.. నోరూరించే వంటలు చేస్తుంటారు. అందరూ కలవడం అనేదే గొప్ప ఆలోచన. ఇక అందరూ కలిసి సంతోషంగా గడిపితే.. అదే పండగ! అనుబంధాలకు సంక్రాంతి స్వచ్ఛమైన సంబురం.

**సంక్రాంతి వంటలు**

సంక్రాంతి రోజు పాలు పొంగిస్తారు. వాటితో పొంగలి చేస్తారు. పరమాన్నం, పులిహోర, గారెలు... వంటలు చేసుకుం టారు. పిండివంటల విషయానికి వస్తే అరిసెలు, బూరెలు, జంతికలు, సకినాలు చేసుకుంటారు. అలాగే లడ్డూలు, బూంది, మురుకులు, సేమియా పాయసం కూడా వండుకుంటారు. మన సంప్రదాయాలకు ప్రతీకలైన పండుగల్లో సంక్రాంతి ముఖ్యమైనది.

భోగభాగ్యాల తో, సిరిసంపదలను కురిపిస్తూ, కొత్తకాం తులను విరజిమ్ముతూ, కొత్తధాన్యాలతో సంక్రాంతి లక్ష్మి అందరికీ సంతోషం పంచాలన్నదే పొంగల్? ఫెస్టివల్? ఇచ్చే మెసేజ్..

# సంక్రాంతి పండుగ రోజు ఆ ఊళ్లో స్నానం చేయరు.. దీపాలు వెలిగించరు.. సంబరాలకు దూరంగా ఉంటారు.. ఎందుకంటే..!

**సంక్రాంతి వచ్చిందంటే అంటే నెల రోజుల ముందు నుంచే సిటీ జనాలు సొంతూరు వెళ్లి సంబరాలు చేసుకొనేందుకు ముందే టికెట్? బుక్? చేసుకుంటారు. ఇంటిల్లపాది పట్నం దాటి పల్లెకు వెళ్లాల్సిందే. దేశమంతా సెలబ్రేషన్స్? మోడ్? లో ఉన్నా తెలుగు రాష్ట్రాల్లోని ఓ గ్రామం మాత్రం సంక్రాంతి సంబరాలకు దూరంగా ఉంటుంది. అంతే కాదు.. కనీసం స్నానం చేయరు.. దీపాలు వెలిగించరు.. ఇంతకూ ఆగ్రామం ఎక్కడ ఉంది. ఎందుకు ఆ గ్రామంలో జనాలు సంక్రాంతి సంబరాలకు దూరంగా ఉంటారో ఈ స్టోరీలో తెలుసుకుందాం. . .!**




సంక్రాంతి వచ్చిందంటే చాలు జనాలు సంబరాల్లో మునిగి తేలుతారు. తెలుగురాష్ట్రాల్లో అతి పెద్ద పండుగల్లో సంక్రాంతి ఒకటి. ఈ పండుగకు వృత్తి, వ్యాపార రీత్యా ఇతర దేశాలు... రాష్ట్రాల్లో స్థిరపడిన వారు సొంతూరుకు వచ్చి సంబరాలు చేసుకుంటారు. కాని ఆంధ్రప్రదేశ్? లోని అనంతపురం జిల్లాలో పి. కొత్తపల్లి గ్రామంలో మాత్రం సంక్రాంతి సంబరాలు చేసుకోరు. కనీసం ఆ రోజు ఇల్లు ఊడవరు.. స్నానం చేయరు. అసలు ఆ గ్రామంలో మాత్రం అసలు పండగ వాతావరణమే కనిపించదు. దేశమంగా సంక్రాంతి సంబరాల్లో మునిగిపోతుండగా.. పి.కొత్తపల్లి వాసులు మాత్రం మామూలు రోజుకంటే సాధారణంగా ఉంటారు.

ఎక్కడ ఉందంటే.. ఆత్మకూరు నుంచి కల్యాణదుర్గం వెళ్లే మార్గంలో పి.కొత్తపల్లి గ్రామం ఉంది. 300 కుటుంబాలున్న ఈ గ్రామంలో ఎన్నో సంవత్సరాలుగా సంక్రాంతి పండుగను జరుపుకోవడం లేదు. సంక్రాంతిని ఎందుకు జరుపుకోవడం లేదంటే.. ఆ పి.కొత్తపల్లి గ్రామస్తులు తమ పూర్వీకులు చెప్పిన ఒక కథను ఒకదానిని చెబుతుంటారు.

**వెళ్లిన వాళ్లు.. వెళ్లినట్లే..**

చాలా సంవత్సరాల క్రితం పి.కొత్తపల్లి గ్రామంలో కూడా అందరిలాగానే సంక్రాంతి పండగను జరుపుకునే వారని.. అయితే అలా ఒకసారి సంక్రాంతి పండగ కోసం సరుకులు కొనుగోలు చేయడానికి వెళ్లిన ఓ వ్యక్తి ఆత్మకూరు సంతకు వెళ్లగా...అక్కడ ఉన్నట్టుండి ఆ వ్యక్తి అక్కడే కుప్పకూలి ప్రాణాలు విడిచాడు. ఈ ఘటనను అందరూ సాధారణ ఘటనగానే భావించారు. కానీ ఆ తర్వాతి రోజు అలాగే సంతకు వెళ్లిన మరో ముగ్గురు కూడా అలానే మరణించారు. దీంతో ఆ గ్రామస్థుల్లో భయం మొదలైంది. ఆ తర్వాత వరుసగా పండగకు సంతకు వెళ్లిన వాళ్లు.. వెళ్లినట్లే ప్రాణాలతో తిరిగి రాకపోవడంతో వారికి సంక్రాంతి అంటే భయం మొదలైంది. అప్పటి నుంచి సంక్రాంతి పండుగ చేసుకుంటే తమ గ్రామస్థులకు ఏదో ఒక అనర్థం జరుగుతుందని గ్రామవాసులు భయపడిపోయారు. అప్పట్నుంచి తమ ఊళ్లో సంక్రాంతి పండగను జరుపుకోవద్దని గ్రామపెద్దలు తీర్మానించుకున్నారు.


తరాలు మారినప్పటికీ.. అప్పుడు తమ గ్రామ పెద్దలు తీసుకున్న నిర్ణయాన్ని పి.కొత్తపల్లి గ్రామస్థులు ఇప్పటికీ పాటిస్తూనే ఉన్నారు. తమ పూర్వీకులు ఇచ్చిన ఆదేశాలను పాటిస్తూ వారు ఇప్పటికీ సంక్రాంతి పండుగ జరిగే మూడు రోజుల పాటు ఇల్లు, వాకిలిని శుభ్రం చేసుకోరు. ఇంటి ముందు ముగ్గులు వేయరు. పిండి వంటలు చేసుకోరు. టీ కొత్తపల్లి గ్రామస్తులు సంక్రాంతి పండుగను జరుపుకోవడమే మానేయడం వినడానికి కాస్త విచిత్రంగానే ఉన్నా.. ఇది నిజం..! అలా సంక్రాంతికి పండుగకు దూరంగా పి. కొత్తపల్లి గ్రామం ఉండడం విశేషం..!

# ఈ పదీ అలవాటు చేసుకుంటే.. మీ బ్రెయిన్ పవర్ ఫుల్?!

**చిన్నపాటి వ్యాయామాల నుంచి చన్నీటి స్నానం దాకా ఎన్నో మార్గాలు**

**మెదడుకు పదును పెడుతూ ఉంటే మరింత పవర్**

**ఏమేం చేయాలన్న దానిపై ఆరోగ్య నిపుణులు చేస్తున్న సూచనలివీ..**



పొద్దున్న లేస్తే సవాలక్ష పనులు. ఒత్తిళ్లతో మెదడు మొద్దుబారిపోతుంటుంది. చురుగ్గా ఉండలేకపోతుంటాం. ఏకాగ్రత కుదరదు. కానీ ఈ సమస్యలను తప్పించి మెదడు చురుగ్గా, పవర్ ఫుల్ గా పనిచేసేందుకు పది రకాల అలవాట్లు చేసుకోవాలని ఆరోగ్య నిపుణులు చెప్తున్నారు. వీటితో జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, ఆలోచనా శక్తితోపాటు మొత్తంగా మెదడు శక్తిమంతం అవుతుందని వివరిస్తున్నారు. ఆ సూచనలు ఏమిటో చూద్దామా..

**శారీరక కదలికలు, వ్యాయామం**

వ్యాయామం, శారీరక కదలికలు శరీరంలో రక్త సరఫరా తగిన విధంగా ఉండేలా చూస్తాయి. ముఖ్యంగా మెదడుకు రక్త సరఫరా పెరిగి.. ఆక్సిజన్, పోషకాలు తగిన స్థాయిలో అందుతాయి. అందుకని మరీ కఠిన వ్యాయామాలు చేయాల్సిన అవసరం లేదని.. ఏరోబిక్ వ్యాయామాలు, నడక, జాగింగ్ వంటివి కూడా సరిపోతాయని నిపుణులు చెప్తున్నారు.

**మెదడుకు శక్తినిచ్చే ఆహారం**

యాంటీ ఆక్సిడెంట్లు, మంచి ఫ్యాట్స్, విటమిన్లు, మినరల్స్ ఉండే ఆహారం తీసుకుంటే.. మెదడుకు సంబంధించి సమస్యలు నియంత్రణలో ఉంటాయి. ముఖ్యంగా కూరగాయలు, బెర్రీస్, చేపలు, డ్రైఫ్రూట్స్ వంటివి మెదడు పనితీరును మెరుగుపరుస్తాయి.

**తగినంత మంచి నిద్ర**

మనం నిద్రపోయినప్పుడు మెదడు.. మన జ్ఞాపకాలు, కొత్తగా నేర్చుకున్న అంశాలను క్రమపద్ధతిలో స్టోర్ చేసుకుంటుంది. రోజువారీ ప్రక్రియల్లో ఉత్పత్తయ్యే విష పదార్థాలు, వ్యర్థాలను బయటికి పంపిస్తుంది. అలాగని ఎక్కువ సేపు నిద్రపోవడం కాదు. తగినంత సమయం, పూర్తి గాఢనిద్ర ఉండేలా జాగ్రత్త పడాలి.

**ధ్యానం చేయడం**

రోజూ కాసేపు ప్రశాంతంగా కూర్చుని ధ్యానం చేయడం వల్ల మెదడులోని గ్రేమేటర్ పెరుగుతుందని హార్వర్డ్ మెడికల్ స్కూల్ పరిశోధనల్లో తేలింది. మనం కొత్త విషయాలు నేర్చుకోవడానికి, జ్ఞాపకశక్తికి, ఉద్వేగాలను నియంత్రించుకోవడానికి ఈ గ్రే మేటరే కీలకం.

**సోషల్ యాక్టివిటీస్..**

స్నేహితులు, కుటుంబ సభ్యులతో కలసి సరదాగా గడపడం, హృదయపూర్వక సంబంధ బాంధవ్యాలను నెరపడం కూడా మెదడు చురుగ్గా, శక్తిమంతంగా ఉండటానికి తోడ్పడుతుందని ఎన్నో పరిశోధనల్లో తేలింది. ఈ అలవాటు వృద్ధాప్యంలో మతిమరపు రాకుండా కూడా చూస్తుందట.

**మెదడుకు మేత.. పజిల్స్..**

ఏదైనా చదువుతూ ఉండటం, పజిల్స్, కొత్త సబ్జెక్టులను నేర్చుకోవడం వంటివి మెదడు పనితీరును బాగా మెరుగుపరుస్తాయని అమెరికాకు చెందిన నేషనల్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ పరిశోధనల్లో తేలింది. మెదడుకు ఎప్పుడూ పనిచెప్తుండటం వల్ల న్యూరోప్లాస్టిసిటీ అంటే మెదడు కణాలు యాక్టివ్ గా ఉండటాన్ని పెంచుతుందట.

**కొత్త భాష, కొత్త వాయిద్యం నేర్చుకోవడం..**

ఏదైనా కొత్త భాషను, కొత్త వాయిద్యాన్ని నేర్చుకోవడం వంటివి మెదడులోని వివిధ భాగాలను యాక్టివేట్ చేస్తాయని శాస్త్రవేత్తలు చెప్తున్నారు. శరీరంలోని చేతులు, కాళ్లు, చర్మం, కళ్లు వంటి అవయవాలను నియంత్రించే సామర్థ్యం మరింత పెరుగుతుందని.. వృద్ధాప్యంలో వచ్చే సమస్యలను ఇది దూరంగా ఉంచుతుందని వివరిస్తున్నారు.

**చేతి రాతను ప్రాక్టీస్ చేయడం**

మంచి చేతి రాతను ప్రాక్టీస్ చేయడం కూడా మెదడు పనితీరును, మోటార్ స్కిల్స్ ను పెంచుతుందట. ఇది భాష, ఆలోచనా శక్తి వంటి వాటిని మెరుగుపరుస్తుందట.

**కాసేపు చల్లటి నీటిలో స్నానం చేయడం**

రోజూ కాసేపు చల్లటి నీటిలో స్నానం చేయడం వల్ల శరీరంలో వేగస్ నాడీ స్టిమ్యులేట్ అవుతుందట. నోరాడ్రినలిన్ హార్మోన్ ఉత్పత్తిని పెంచుతుందట. ఇది యాంగ్జైటీని తగ్గించి.. మెదడు చురుగ్గా చేస్తుందట.

**పాజిటివ్ దృక్పథాన్ని పెంచుకోవడం**

నెగెటివ్ ఆలోచనలను దూరం పెట్టి.. పాజిటివ్ థింకింగ్ ను పెంచుకోవడం వల్ల శరీరంలో ఒత్తిడికి కారణమయ్యే హార్మోన్లు తగ్గిపోతాయట. మానసిక ఆరోగ్యం బాగుంటే మెదడు పనితీరు బాగుంటుందని.. జీవితకాలం పెరుగుతుందని శాస్త్రవేత్తలు చెప్తున్నారు.

# ఇవి తిన్నా.. ఇవి తాగినా కూడా బరువు ఇట్టే తగ్గిపోతారు



'తక్కువ పని చేస్తూనే.. ఎక్కువ ఫలితం పొందాలి'.. చాలా మంది మైండ్స్ దీనికే అలవాటు పడ్డయ్. దీనికే స్మార్ట్ వర్క్ అని పేరు పెట్టి కొత్త కొత్త పద్ధతులు కనుగొంటున్నారు. ఇదే ఎక్సర్ సైజ్ కి, హెల్త్ కి కూడా వర్తిస్తుంది. 'అబ్బ వెయిట్ తగ్గాలంటే రోజూ గన్ని కిలోమీటర్లు ఉరకాల్నా? 'అని చాలా మంది గొణుక్కుంటారు. ఇలాంటి వాళ్ల కోసమే తక్కువ ఎఫర్ట్స్ తో బరువు తగ్గేలా, ఆరోగ్యంగా ఉండేలా కొత్త టిప్స్ కనుగొన్నరు కొంతమంది ఫిట్నెస్ నిపుణులు. 'తిన్న క్యాలరీల కంటే ఎక్కువ క్యాలరీలను ఖర్చు చెయ్యాలి'అని అందరికి తెలిసిన సూత్రాన్ని దీనికి అప్లై చేసినరు.

**రెండు పనులు ఒకేసారి**

యాక్టివ్ గా ఉండాలంటే ఎక్సర్ సైజ్ చెయ్యాలి. కానీ మీరు టీవీ చూస్తూ బిజీగా ఉంటారు. చెయ్యాలని తెలిసినా.. బద్ధకంతో చెయ్యలేరు. అందుకే
టీవీ చూస్తూనే కొన్ని పుషప్స్ చేయండి
బ్రష్ చేస్తున్నప్పుడు కొన్ని గుంజీలు తీయండి.
లంచ్, డిన్నర్ తర్వాత కనీసం ఓ ఇరవై నుంచి ముప్పై నిమిషాలు పాటలు వింటూ నడవండి.

**మంచి మసాల దినుసులు**

మన జీవక్రియకు తోడ్పడే లవంగం, దాల్చిన చెక్క, పసుపు, ఎర్ర మిరియాలు, అల్లం వంటి పదార్థాలు రోజూ మీ డైట్ లో ఉండే విధంగా చూసుకోండి.
లవంగం, దాల్చిన చెక్క రక్తంలో చక్కెరని తగ్గిస్తాయి.
అల్లం చర్మకాంతికి దోహదం చెయ్యటంతో పాటు ఆహారం సంపూర్ణంగా జీర్ణం కావడా నికి ఉపయోగపడుతుంది.
ఎర్ర మిరియాలు రక్త నాళాల పనితీరుని మెరుగుపరుస్తాయి.
పసుపు పిత్తాశయ పనితీరుని మెరుగుపరుస్తుంది.

**చల్లని నీళ్లు తాగండి**

నీళ్ల రుచి ఉష్ణోగ్రతపై ఆధారపడి ఉంటుంది. చల్లని నీళ్లు తాగటం వల్ల ఎలాంటి ఇబ్బంది లేని వారు చల్లని నీళ్లు తాగితే మంచిది. చల్లని నీళ్లు తాగటం వల్ల శరీరంలోని కొన్ని క్యాలరీలు ఖర్చవుతాయి. ఈ పని చెయ్యటం అంత కష్టమైనదేం కాదు. ఒక గ్లాసు చల్లని నీళ్లు తాగితే 10 నుంచి 15 క్యాలరీలు ఖర్చు వుతాయి. బరువు తగ్గటానికి చల్లని ఆహారం తీసుకోవడాన్ని ఐస్ డైట్ అని కూడా అంటారు. చల్లని ఆహారం తీసుకోవడం వల్ల శరీరం వేడె క్కడానికి కొన్ని క్యాలరీలను ఖర్చు చేస్తుంది.

**కొంచెం నడుస్తూ**

ఇది చాలా ఈజీ పని. లంచ్ తర్వాత కొద్దిసేపు అలా ఎండలో నడవండి. ఇలా రోజూ చెయ్యటం వల్ల రక్త నాళాల పనితీరు మెరుగవ్వడమే కాకుండా.. మీ శరీరంలో వస్తున్న మార్పుని తక్కువ సమయంలోనే గుర్తుపడతారు.

**కళ్లని మోసం చెయ్యండి**

తక్కువ పదార్థాలు ఎక్కువ సేపు తినడం వల్ల మీరు ఈజీగా బరువు తగ్గుతారు. ఇది మీ కళ్లని.. పొట్టని మోసం చెయ్యటం ద్వారానే .. సాధ్యమవుతుంది. మీ పదార్థాలను చిన్న చిన్న పీసులుగా కట్ చేసుకోండి. వాటిని చిన్న ప్లేట్ల లో పెట్టుకుని తినండి.

వీటిని మర్చిపోండి

కొన్ని ఆహార పదార్థాలను విడిచిపెడితేనే మీ శరీ రానికి పట్టిన ఫ్యాటీ వదులుతుంది. ఇందుకు మీరు కొన్ని పదార్థాలను శాశ్వతంగా మర్చిపోతే మంచిది. 'ఒక్క సారి ఊహించుకోండి... మీరు చాక్లెట్ ని తినడం మానెయ్యగలరా?", చాక్లెట్ ను తొందరగా మర్చిపోవడం కష్టమే. అందుకే కొంచెం కొంచెం తినడం తగ్గిస్తూ వెళ్లండి. అలాగే స్వీట్స్ ని కూడా. శరీరానికి రోజుకు 500 క్యాలరీలు అవసరం. దీంతో పాటు వారానికి ఒక రోజు జీర్ణాశయానికి ప్లేట్ రెస్ట్ కావాలని న్యూట్రి షన్స్ అంటున్నారు. దీనికి తగ్గట్టుగా డైట్ ని ప్లాన్ చేసుకోవాలని సూచిస్తున్నారు.

**తక్కువ క్యాలరీలు**

యాపిల్స్ తినడం వల్ల కడుపు నిండిన ఫీలింగ్ కలుగుతుంది. భోజనానికి 15 నిమిషాల ముందు యాపిల్స్ తినడం వల్ల తక్కువ తింటారు. దీని వల్ల రోజు మొత్తంలో మీరు తీసుకునే ఆహారంలో దాదాపు 200 క్యాలరీల వరకు తగ్గుతాయి.

# కోరిన కొలువుకు.. కోర్సే సిఫారసు



ఉజ్వలమైన కెరియర్ అన్వేషణలో ఉన్నప్పుడు వికసించే రంగాన్ని గుర్తించడం మొదటి మెట్టు. అయితే ఇల్లు అలకగానే పండుగ కాదు. ఎంచుకున్న రంగంలో చోటు పొందేందుకు కావల్సిన మెట్లు ఎక్కడున్నాయో గుర్తించాలి. ఆపై ఒక్కో మెట్టు ఎక్కుతూ కలల కెరియర్‌ను చేరుకోవాలి.

శరవేగంగా ఎదుగుతోన్న సైబర్ సెక్యూరిటీ రంగం తగిన నిపుణుల కోసం నిరీక్షిస్తోంది. సైబర్ దాడులు, సైబర్ చౌర్యాలు రోజురోజుకీ పెరుగుతున్న తరుణంలో చొరబాటు దారులు మూసేందుకు వృత్తి నిపుణుల అవసరం మరింతగా పెరుగుతోంది. అంటే ఇప్పటికిప్పుడు సైబర్ సెక్యూరిటీ రంగంలోకి ప్రవేశించాలన్న లక్ష్యంతో ప్లస్ టూ తర్వాత డిగ్రీ, పీజీ చేసేందుకు ఆరేళ్లు పడుతుంది. కాబట్టి ఈ రంగం అప్పటికే నిపుణులతో నిండిపోతుంది, మనకు చోటు దక్కదేమోనని బెంగ అవసరం లేదు. సైబర్ నేరగాళ్లు స్వైర విహారం చేస్తూ వేయి బాహువులతో కొత్త కొత్త
వర్చువల్ ప్రాంతాలకు విస్తరిస్తున్నారు. అందువల్ల అప్పటికీ ప్రొఫెషనల్స్ అవసరం ఇంకా పెరుగుతుందే తప్ప తరగదు.

**దారులెన్ని?**

సైబర్ జగత్తులో విపత్తులను నిరోధించేందుకు నిర్ణయించుకున్న యువత వివిధ అస్త్ర శస్త్రాలు (కోర్సులు) సిద్ధం చేసుకోవాలి. అందుకు అండర్ గ్రాడ్యుయేట్ కోర్సుల నుంచి స్వల్పకాలిక డిప్లొమా కోర్సుల వరకూ అందుబాటులో ఉన్నాయి. సావకాశంగా సైబర్ సెక్యూరిటీ కెరియర్‌ను మలచుకునే అవకాశం ఉన్న వారికి డిగ్రీ కోర్సులు సౌకర్యవంతంగా ఉంటాయి. ఇప్పటికే డిగ్రీ పూర్తి చేసుకున్నవారు తక్కువ సమయంలో కనీస అవగాహన, పరిమిత నైపుణ్యాలు అలవర్చుకునేలా డిప్లొమా, సర్టిఫికెట్ కోర్సులూ అక్కరకు వస్తున్నాయి. బీటెక్ సైబర్ సెక్యూరిటీ లేదా కంప్యూటర్ సైన్స్ (సైబర్ సెక్యూరిటీ): కంప్యూటర్ సైన్స్‌లో శాస్త్ర విజ్ఞాన సామర్థ్యాలను నేర్పించడంతో పాటు సైబర్ సెక్యూరిటీ సబ్జెక్టును ఒక ప్రత్యేక అంశంగా చూపిస్తారు. దీనివల్ల కంప్యూటర్ సైన్స్ క్షేత్రంలో సైబర్ సెక్యూరిటీ ఆయుధ బలంతో సైబర్ శత్రువులను ఎదుర్కొనే శక్తి సంపాదిస్తారు. ఇంజినీరింగ్ స్ట్రీమ్ వైపు వెళ్లని వాళ్లూ సాధారణ డిగ్రీ కోర్సుతోనూ సైబర్ సెక్యూరిటీ ప్రత్యేక సబ్జెక్టుగా నేర్చుకొనే అవకాశం ఉంది.

**కనీస విద్యార్హతలు**

బీటెక్ కోర్సులో ప్రవేశానికి ఇంటర్ మార్కులు, ఉమ్మడి ప్రవేశ పరీక్షలైన ఈఏపీసెట్, ఐఐటీ-జేఈఈ ఆధారంగా సీట్లు ఇస్తారు. ఇతర కోర్సుల్లో ప్లస్ టూ స్థాయిలో 50 శాతం మార్కులతో ప్రవేశ అర్హత లభిస్తుంది.

**ఏం నేర్పుతారు?**

ప్రస్తుతం సైబర్ దాడులు జరుగుతున్న తీరుతెన్నులు, సాధారణంగా డేటా భద్రతకు ఉండే రక్షణ వలయాలు, సాంకేతికంగా చొరబాట్లు జరగకుండా ఏ విధంగా అడ్డుకట్ట వేయాలి? అన్న విషయాలను క్షుణ్నంగా అధ్యయనం చేసి సిలబస్ రూపకల్పన చేస్తారు. నెట్‌వర్క్ సెక్యూరిటీ, డిజిటల్ ఫోరెన్సిక్, రిస్క్ మేనేజ్‌మెంట్, ఎథికల్ హ్యాకింగ్, క్రిప్టోగ్రఫీల్లో మౌలిక అంశాలను ఈ కోర్సుల్లో భాగంగా బోధిస్తారు.

ఈ నైపుణ్యాలు నేర్చుకుంటే పరిగణనలోకి తీసుకునే పొజిషన్లు:

- **సైబర్ సెక్యూరిటీ, అనలిస్ట్**
- **ఎథికల్ హ్యాకర్**
- **డిజిటల్ ఫోరెన్సిక్ స్పెషలిస్ట్**
- **నెట్‌వర్క్ సెక్యూరిటీ ఇంజినీర్**
- **సెక్యూరిటీ కన్సల్టెంట్**
- **మాల్వేర్ అనలిస్ట్**

**తాజా అభ్యర్థులకు రాజమార్గం**

భారత్‌లో సైబర్ సెక్యూరిటీ రంగంలో భవిష్యత్తులో రానున్న 8 లక్షల ఉద్యోగాల్లో చోటు పొందాలంటే కొన్ని మౌలిక సామర్థ్యాలను సొంతం చేసుకోవాలి.
విండోస్, లినక్స్ లాంటి ఆపరేటింగ్ సిస్టమ్స్, నెట్‌వర్కింగ్‌పై పట్టు
ఫైర్‌వాల్స్, యాంటీ వైరస్, చొరబాటు గుర్తింపు సామర్థ్యం
సైబర్ దాడుల ముప్పును తప్పించే స్కానర్స్‌పై అవగాహన ఉంటే అది అదనపు అర్హత అవుతుంది.

బీఎస్సీ సైబర్ సెక్యూరిటీ / డిజిటల్ సెక్యూరిటీ / ఫోరెన్సిక్: ఈ కోర్సులో ముఖ్యంగా సైబర్ సెక్యూరిటీ, సైబర్ దాడుల ముప్పు అవకాశాలు, ఒకవేళ దాడులు జరిగితే డిజిటల్ పరిశోధన అంశాలపై దృష్టి పెడతారు.

సైబర్ సెక్యూరిటీతో బీసీఏ: పటిష్ఠమైన సైబర్ సెక్యూరిటీ పునాదులతో కంప్యూటర్ అప్లికేషన్స్‌ను ఈ కోర్సు ద్వారా నేర్చుకోగలుగుతారు.

సైబర్ నేరాలు - చట్టాలు, ఫోరెన్సిక్ అకౌంటింగ్‌తో బీకామ్: సైబర్ నేరగాళ్లు సంస్థల భద్రతా వలయాలను ఛేదించుకుని, చొరబడి ఆర్థికంగా దెబ్బతీస్తారు. సైబర్ నేరాల్లో సాంకేతిక అంశం ఒకటైతే, దాడుల వల్ల జరిగే నష్టాల ఆడిటింగ్, అకౌంటింగ్‌పై ఆసక్తి ఉన్న వారికి ఈ కోర్సు ప్రయోజనకరంగా ఉంటుంది. ఇప్పటికే డిగ్రీలు, పీజీలు దాటి వచ్చేసిన విద్యార్థులు ఈ రంగంలో రాణించాలనుకుంటే వారి కోసమూ స్వల్పకాలిక వ్యవధితో డిప్లొమా, సర్టిఫికెట్ కోర్సులున్నాయి.

డిప్లొమా ఇన్ సైబర్ సెక్యూరిటీ: వివిధ ప్రైవేట్ శిక్షణ సంస్థలు ఉపాధి ప్రధాన (జాబ్ ఓరియంటెడ్) లక్ష్యంగా డిప్లొమా కోర్సులు అందిస్తున్నాయి. సైబర్ సెక్యూరిటీ ప్రాథమికాంశాలు నేర్పించే ఈ తరహా డిప్లొమాలతో ఈ రంగంలో ప్రవేశ స్థాయి (ఎంట్రీ లెవల్) ఉద్యోగాలు పొందవచ్చు.

సర్టిఫికెట్ కోర్సులు: సైబర్ సెక్యూరిటీ సబ్జెక్టుపై ఆసక్తి ఉన్నవారు చేసేందుకు స్వల్పకాలిక ఆన్‌లైన్ కోర్సులు అందుబాటులో ఉన్నాయి. సైబర్ సెక్యూరిటీ ప్రొఫెషనల్ సర్టిఫికెట్ కోర్సులను టెక్ దిగ్గజ సంస్థలు గూగుల్, ఐబీఎంలు అందిస్తున్నాయి. ప్రస్తుత సైబర్ ప్రపంచంలో ఎదుర్కొంటున్న ముప్పులు, పరిష్కార సామర్థ్యాలపై ఈ కోర్సులు దృష్టి పెడుతున్నాయి. అందుకే ఇవి జాబ్ రెడీ కోర్సులుగా గుర్తింపు పొందాయి.

# సీనియర్స్ లో బాలయ్య ఒక్కడే అలా!



ఫిట్ నెస్ విషయంలో సెలబ్రిటీలు ఎంత కేర్ ఫుల్ గా ఉంటారు? అన్నది చెప్పాల్సిన పనిలేదు. రోజులో రెండు గంటలు తప్పక వ్యాయామానికి కేటాయిస్తారు. ఒకప్పుడు ఫిట్ నెస్ పరంగా బాలీవుడ్ తారలు హైలైట్ అయ్యేవారు. ఇప్పుడు వాళ్లను మించిన ఫిట్ నెస్ ఫ్రీక్ లుగా టాలీవుడ్ స్టార్లు తయారవుతున్నారు. ఫిట్ నెస్ విషయంలో ఎంత మాత్రం అజాగ్రత్తగా ఉండటం లేదు. కేవలం పాత్ర అవసరం మేరకే కాకుండా ఫిట్ నెస్ పై ప్రత్యేక శ్రద్ధతో శ్రమిస్తున్నారు. దీంతో రెండు రకాల లాభాలు పొందుతున్నారు. మంచి ఆరోగ్యంతో పాటు కావాల్సిన లుక్ లోకి మారిపోతున్నారు. సీనియర్ హీరోలు వెంకటేష్, నాగార్జున ఈ విషయంలో ఎప్పటి నుంచో ముందుంటున్నారు. వెంకటేష్ మంచి బాడీషేప్ మెయింటెన్ చేయడం అన్నది కొన్ని దశాబ్దలుగా జరుగుతోంది. ఇప్పటికీ నాగార్జున అదే స్మార్ట్ లుక్ లో అలరిస్తున్నారు. వీరిద్దరిని చూసి...ప్రత్యేకించి నాగార్జున స్పూర్తితో మెగాస్టార్ చిరంజీవి కూడా స్మార్ట్ లుక్ లోకి మారిపోయారు. ఇప్పటి వరకూ లుక్ పరంగా పెద్దగా పట్టించుకోలేదు గానీ తాను కూడా మారాలని చిరంజీవి కసరత్తులు మొదలు పెట్టి రూపంలో చాలా మార్పులే తీసుకొచ్చారు. వింటేజ్ లుక్ లో వైరల్ అవుతోన్న చిరంజీవి తాజా ఫోటోలే అందుకు నిదర్శనం. ఈ స్మార్ట్ లుక్ లోనే శంకర ప్రసాద్ లో అలరించనున్నారు. ఇకపై అన్నయ్య ఇదే లుక్ ని మెయింటెన్ చేయాలని అభిమానులు కోరుతున్నారు. వాళ్ల కోరిక సహా ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని చిరు కసరత్తులు వదిలే ఛాన్సే ఉండదు. ఇక సీనియర్లలో మిగిలింది ఎవరు? అంటే నటసింహ బాలకృష్ణ. ఇంత వరకూ బాలయ్య జిమ్ వీడియోలు ఎక్కడా బయటకు రాలేదు. ఫిట్ నెస్ పరంగా ఆయన ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటారు? అన్న డేటా కూడా లేదు. ఆన్ స్క్రీన్ పై బాలయ్య లుక్ కోసం ప్రత్యేక కసరత్తులు అవసరం లేదు. బాలయ్య స్వాగ్ తోనే చెల్లిపోతుంది. కానీ ఇంత వరకూ బాలయ్య లుక్ పరంగా మార్పులు తీసుకొచ్చే పాత్రల్లో కనిపించలేదు. ఆ జానర్ స్టోరీలు బాలయ్యకు రాకపోవడంతో? ఆయనా ఛాన్స్ తీసుకోలేదు. కానీ వస్తే బాలయ్య కూడా అంతకుమించి శ్రమిస్తారు. అతడెప్పుడు దర్శకుల హీరోనే. వెండి తెరపై దర్శకుల హీరోగా కనిపించడం కోసం ఎంతైనా కష్టపడతారు. మరి ఆ ఛాన్స్ 111వ సినిమాకు ఉంటుందా? ఉండదా? అన్నది చూడాలి. ఇప్పటికే గోపీచంద్ మలినేనితో 111వ చిత్రం ప్రకటించిన సంగతి తెలిసిందే.



షెరీనా కపానీ కస్టమ్ క్రిమ్సన్ చీరలో సిమ్రాన్ కౌర్ మండిపడింది




పరాశక్తి ఈవెంట్‌లో శ్రీలీల టైమ్‌లెస్ బ్లాక్ శారీ మ్యాజిక్

## సామ్ న్యూ స్ట్రాటజీ: నో హీరోస్..ఐయామ్ ద హీరో!

కొంత మంది కెరీర్ ఒక దశ వరకే ఉంటుంది. మరి కొందరిది అంతకు మించి అన్నట్టుగా సాగుతూ వుంటుంది. మారుతున్న కాలాన్ని బట్టి తమని తాము మార్చుకుంటూ కొత్త తరహాలో ట్రై చేస్తూ ఉండటంతో కొంత మంది కెరీర్ ఎలాంటి ఒడిదుడులు లేకుండా సాగుతూ ఉంటుంది. అయితే ఆ మార్పులకు శ్రీకారం చుట్టని వారు మాత్రం తెరమరగైపోతుంటారు. కానీ సమంత మాత్రం మొదటి పంథాని ఎంచుకుని ప్రేక్షకుల అటెన్షన్‌ని తన వైపు తిప్పుకుంటోంది. 2023లో రౌడీ స్టార్ విజయ్ దేవరకొండతో కలిసి సామ్ చేసిన రొమాంటిక్ లవ్ స్టోరీ -ఖుషి-.

ఇది బ్లాక్ బస్టర్ అనిపించుకోలేకపోయినా ఫరవాలేదు అనిపించింది. ఇక దీనికి ముందు చేసిన -శాకుంతలం- డిజాస్టర్ కావడం, మయోసైటీస్‌తో సామ్ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం వంటి కారణాలతో సామ్ కెరీర్ ఇక ముగిసినట్టేననే కామెంట్‌లు వినిపించాయి. దీంతో కొంత విరామం తీసుకున్న సమంత తానే నిర్మాతగా నిర్మించిన చిన్న మూవీ -శుభం-తో మాయా మాతాశ్రీగా గెస్ట్ క్యారెక్టర్‌లో మెరిసింది. -ఖుషి- తరువాత రెండేళ్ల విరామం తీసుకున్న సామ్ తన పంథా మార్చుకుని కొత్త తరహా సినిమాలకు శ్రీకారం చుడుతోంది.ఇందులో భాగంగానే 'మా ఇంటి బంగారం' చేస్తోంది. నందినిరెడ్డి దర్శకత్వం వహిస్తోంది. సమంత నటిస్తూ నిర్మిస్తున్న ఈ ఫ్యామిలీ యాక్షన్ డ్రామాకు



ఆమె భర్త, దర్శకుడు రాజ్ నిడిమోరు క్రియేషన్‌లో తెరకెక్కుతున్న ఈ మూవీ టీజర్ సినిమాపై అంచనాల్ని పెంచేసింది. అత్తగారింట్లోకి అడుగు పెట్టిన కోడలు..వారం రోజుల్లో అందరితో కలిసి పోతానని చెబుతుంది. అయితే తనని ఇష్టపడిని ఫ్యామిలీ కారణంగా తను ఎలాంటి సంఘటనల్ని ఎదుర్కొంది?..వాటి నుంచి తనని తాను ఎలా కాపాడుకుంది- అనే ఆసక్తికరమైన కథతో ఈ మూవీని తెరకెక్కించారు.సినిమాలో సామ్ మరోసారి యాక్షన్ హీరో అవతారం ఎత్తడంపై చర్చ జరుగుతోంది. -ఏమాయ చేసావే-తో కెరీర్ ప్రారంభించి -ఖుషి- వరకు స్టార్ హీరోలు, క్రేజీ హీరోలతో కలిసి నటించిన సమంత ఇప్పుడు సరికొత్త పంథాని ఎంచుకుని హీరోలకు దీటుగా యాక్షన్ అవతారం ఎత్తిందని చెబుతున్నారు. నో హీరోస్..ఐయామ్ ద హీరో అనే స్ట్రాటజీతో సమంత సరికొత్త పంథాలో సినిమాలు చేసే ఆలోచనలో ఉందని, అందులో భాగంగానే -మా ఇంటి బంగారం- మూవీ చేస్తోందని అంటున్నారు.దీనికి ప్రధాన కారణం హీరోలతో సంబంధం లేకుండా తానే హీరోగా యాక్షన్ సన్నివేశాల్లో ఇరగదీస్తోందని, ఈ మూవీలో సామ్‌పై షూట్ చేసిన యాక్షన్ ఘట్టాలు సినిమాకు ప్రధాన హైలైట్‌గా నిలుస్తాయని ఇండస్ట్రీ వర్గాలు అంటున్నాయి. ఇండస్ట్రీలో ఒకప్పుడు ఆ ఫేజ్‌ని విజయశాంతి ఫిల్ చేసింది. హీరోలకు దీటుగా సినిమాలు చేస్తూ తన సత్తా చాటుకుంటూ వచ్చింది. ఇప్పుడు అదే పార్ములాని ఫాలో అవుతూ సమంత ఇండస్ట్రీలో కొత్త తరహా సినిమాలని అందించడం ఖాయం అని -మా ఇంటి బంగారం- టీజర్ చూసిన వారంతా కామెంట్‌లు చేస్తున్నారు.